# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు






ప్రచురణ : జగిత్యాల సంపుటి : 05 సంచిక : 352 పేజీలు : 04 వెల రూ. 2 బుధవారం 05 - 08 - 2026


## పదేళ్ల పాలనలో బీఆర్ఎస్
# రాష్ట్రాన్ని పట్టించుకోలేదు

- మహేశ్ కుమార్ గౌడ్ సంచలన ఆరోపణలు
- బీఆర్ఎస్‌కు క్షుద్రపూజలు చేయడం అలవాటని టీపీసీసీ చీఫ్ ఆరోపణ
- మాజీ మంత్రి హరీశ్ రావు ఆలయాల పర్యటనలపై ప్రశ్నలు
- జూన్ 2, జులై 23 తేదీల్లో హరీశ్ ఎక్కడున్నారో చెప్పాలని డిమాండ్
- పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ రాష్ట్రాన్ని పట్టించుకోలేదన్న మహేష్ గౌడ్
- తెలంగాణ ప్రజలకు ఆ పార్టీ క్షమాపణ చెప్పాలని వ్యాఖ్య



**హైదరాబాద్ :** బీఆర్ఎస్ పార్టీకి క్షుద్రపూజలు చేయడం ఒక అలవాటుగా మారిందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ సంచలన ఆరోపణలు చేశారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు ఇటీవల కొన్ని ఆలయాలను సందర్శించడంపై ఆయన పలు ప్రశ్నలు లేవనెత్తారు. హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మహేశ్ గౌడ్ మాట్లాడారు. జూన్ 2న తిరుచ్చి, జులై 23న శివమొగ్గకు హరీశ్ రావు ఎందుకు వెళ్లారని ఆయన నిలదీశారు. ఆయా తేదీల్లో హరీశ్ రావు ఎక్కడ ఉన్నారో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ పర్యటనలకు సంబంధించి తన వద్ద పక్కా ఆధారాలు ఉన్నాయని మహేశ్ గౌడ్ వెల్లడించారు. పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ తెలంగాణకు చేసిందేమీ లేదని, అందుకే ప్రజలు ఆ పార్టీని తిరస్కరించారని మహేశ్ కుమార్ గౌడ్ విమర్శించారు. ఎన్నో త్యాగాలతో సాధించుకున్న తెలంగాణలో ప్రజల నమ్మకాన్ని బీఆర్ఎస్ పూర్తిగా కోల్పోయిందని ఆయన పేర్కొన్నారు. చేసిన తప్పులకు గాను బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. - మిగతా 2 లో



## నామినేషన్ పత్రాలను రేవంత్ రెడ్డి సొంతంగా నింపగలరా?

- బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ సవాల్
- ఇంజినీరింగ్ విద్యార్థులను ఉద్దేశించి రేంత్ రెడ్డి దారుణ వ్యాఖ్యలు చేశారన్న అరవింద్
- విద్య పట్ల కనీస చిత్తశుద్ధి లేని వ్యక్తి అంటూ విమర్శలు
- రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి దారుణంగా తయారైందని వ్యాఖ్య

**హైదరాబాద్ :** ఇంజినీరింగ్ విద్యార్థులను ఉద్దేశించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు అత్యంత దారుణమని నిజామాబాద్ - మిగతా 2 లో

## ఏ నియోజకవర్గానికైనా
# స్థానిక ఎమ్మెల్యేనే బాస్



- టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, పార్టీ పరిశీలకుడు జగ్గారెడ్డి
- తుంగతుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విభేదాలు
- 7 పేజీలతో నివేదికను పీసీసీ చీఫ్ కు అందించిన జగ్గారెడ్డి
- అందరి నుంచి అభిప్రాయాలను సేకరించి నివేదికను తయారు చేశామన్న జగ్గారెడ్డి

## పాక్ ఆక్రమిత
# కశ్మీర్‌లో రక్తపాతం



- పాక్‌పై అంతర్జాతీయ సంస్థల ఆగ్రహం
- పీవోకే ఎన్నికల వేళ పెరిగిపోయిన హింస, అశాంతి
- జర్నలిస్టుల అదృశ్యంపై వెల్లువెత్తిన విమర్శలు
- నిరసనల్లో ఇప్పటివరకు 80 మంది మృతి చెందినట్లు వెల్లడి
- ఇంటర్నెట్ సేవల నిలిపివేత, మీడియాపై తీవ్ర ఆంక్షలు

## 36 దేశాల నుంచి 274 మంది
# నేరస్థుల్ని భారత్‌కు తీసుకొచ్చిన కేంద్రం




- ఆపరేషన్ త్రిశూల్
- రూ. 17874 కోట్ల ఆస్తులు జప్తు!
- 36 దేశాల నుంచి 274 మంది పరారీలోని నేరస్థుల్ని భారత్‌కు తీసుకొచ్చిన కేంద్రం
- 2019 నుంచి 2026 వరకు డేటా విడుదల చేసిన హోం శాఖ
- రూ. 17,874 కోట్ల ఆస్తుల అటాచ్‌మెంట్

**ఢిల్లీ :** దేశం విడిచి పారిపోయిన నేరస్థులపై కేంద్ర ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతున్నట్లు కేంద్ర హోం శాఖ వెల్లడించింది. 2019 నుంచి 2026 వరకు మొత్తం 36 దేశాల నుంచి 274 మంది పరారీలో ఉన్న నేరస్థుల్ని భారత్‌కు తీసుకొచ్చినట్లు మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. వీరిలో ఉగ్రవాదులు, గ్యాంగ్‌స్టర్లు, ఆర్థిక నేరస్థులు, మాదక ద్రవ్యాల అక్రమ రవాణాదారులు, హత్యలు, అత్యాచారాలు పోక్సో చట్టం కింద నేరాలకు పాల్పడిన వారు కూడా ఉన్నారని తెలిపింది. ఇదే సమయంలో మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద పరారీలో ఉన్న నేరస్థులకు చెందిన సుమారు రూ. 17874 కోట్ల విలువైన ఆస్తుల్ని ప్రభుత్వ ఏజెన్సీలు అటాచ్ (జప్తు) చేసినట్లు హోం శాఖ స్పష్టం చేసింది. పరారైన ఆర్థిక నేరగాళ్లకు (ఫ్యూగిటివ్ ఎకనామిక్ అఫెండర్స్) సంబంధించిన కేసుల్లో రూ. 18762 కోట్లను తిరిగి స్వాధీనం చేసుకున్నట్లు - మిగతా 2 లో

## ఉదయనిధికి హైకోర్టులో ఊరట
# బెయిల్ మంజూరు



- ఉదయనిధికి మద్రాస్ హైకోర్టు బెయిల్
- విడుదల చేయాలని పోలీసులకు ఆదేశం
- విచారణకు సహకరించాలని కోర్టు సూచన
- రిమాండ్‌కు పంపే ఆలోచన లేదన్న పోలీసులు
- ఎఫ్ఐఆర్ నేపథ్యంలోనే విచారణ చేపట్టినట్లు వెల్లడి
- విచారణ పూర్తికాగానే విడుదల చేస్తామన్న పోలీసులు

**చెన్నై :** తమిళనాడు ప్రతిపక్ష నేత ఉదయనిధి స్టాలిన్‌కు మద్రాస్ హైకోర్టులో ఊరట లభించింది. ఆయనకు న్యాయస్థానం బెయిల్ మంజూరు చేసింది. ఈరోజే విడుదల చేయాలని పోలీసులను ఆదేశించింది. అలాగే విచారణకు పూర్తిగా సహకరించాలని ఉదయనిధికి సూచించింది. ముఖ్యమంత్రి విజయ్, సినీ నటి త్రిషకు సంబంధించిన వ్యాఖ్యల ఆరోపణల కేసులో ఈరోజు పోలీసులు ఉదయనిధిని అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బెయిల్ కోసం ఆయన హైకోర్టును ఆశ్రయించారు. ఉదయనిధిని రిమాండ్‌కు పంపే ఆలోచన తమకు లేదని తమిళనాడు పోలీసులు స్పష్టం చేశారు. ఎఫ్ఐఆర్ నమోదైన నేపథ్యంలో మాత్రమే ఆయన్ను విచారిస్తున్నామని తెలిపారు. విచారణ పూర్తైన వెంటనే విడుదల చేస్తామని కూడా వెల్లడించారు. - మిగతా 2 లో




## గోదావరి జిల్లాల తాగునీటి సమస్యకు
# శాశ్వత పరిష్కారం



- ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్
- జల్ జీవన్ మిషన్ కింద అమలవుతున్న 'అమరజీవి జలధార' ప్రాజెక్టు
- తీరప్రాంతాల్లోని 33 లక్షల మందికి సురక్షిత మంచినీటిని అందించడమే లక్ష్యం
- నిర్దేశిత వ్యవధిలోనే నిర్మాణాలను పూర్తి చేయాలన్న పవన్

**అమరావతి :** జల్ జీవన్ మిషన్ కింద చేపడుతున్న 'అమరజీవి జలధార' ప్రాజెక్టు ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లోని తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతుందని ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ - మిగతా 2 లో

# పేదరికం లేని సమాజం చూడాలనేది నా కల

- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- 2024లో ఎవరూ ఊహించని విధంగా ఎన్డీఏ గెలిచింది
- భయంకర పరిస్థితులు, ఒక విప్లవం కారణంగా 57 శాతం ఓట్లు వచ్చాయి
- రాష్ట్రం అభివృద్ధి బాట పట్టిందన్న సీఎం చంద్రబాబు
- 2024 నాటి పరిస్థితులు, తాజా పరిస్థితులపై వాస్తవాలు ప్రజల ముందు



**అమరావతి :** రాష్ట్ర సమగ్ర సమాచారం ప్రజలకు తెలపడం ముఖ్యమని సీఎం చంద్రబాబు అన్నారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆర్థికశాఖపై శ్వేతపత్రం విడుదల చేసిన సీఎం చంద్రబాబు 2024 నాటి పరిస్థితులు, తాజా పరిస్థితులపై వాస్తవాలు ప్రజల ముందు పెట్టారు. ప్రజలకు ఆర్థిక పరిస్థితిపై సమగ్ర సమాచారం చెబుతున్నట్లు సీఎం వివరించారు. ఇదొక చారిత్రక అంశమన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఏడు శ్వేతపత్రాలు విడుదల చేశామన్నారు. ఎప్పటికప్పుడు ప్రోగ్రెస్ రిపోర్టులు ప్రజలకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం బాగా పని చేస్తుందనేందుకు భోగాపురం విమానాశ్రయం ప్రారంభోత్సవం నిదర్శనమన్నారు. ప్రభుత్వం పనిచేస్తే ప్రజలు ఎలా స్పందిస్తారో అన్నదానికి భోగాపురం ఉదాహరణ అని హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తు అనుసంధానానికి అంతర్జాతీయ గేట్‌వేగా తయారు చేశామన్నారు. సమైక్యాంధ్రప్రదేశ్‌లో తెలుగు జాతి కోసం అభివృద్ధి చేశామని, రెండు రాష్ట్రాలు కూడా తానే అభివృద్ధి చేసినట్లు సీఎం - మిగతా 2 లో

# సంపాదకీయం

## ఉన్నత విద్య సామాన్యులకు సైతం అందుబాటులోకి తేవాలి

(హెచ్.ప్రతాప్)

ఒక దేశ భవిష్యత్తును నిర్మించేది సహజ వనరులు కాదు, మానవ వనరులు. ఆ మానవ వనరులను జ్ఞానం, నైపుణ్యాలు, సృజనాత్మకతతో తీర్చిదిద్దేది ఉన్నత విద్య. అందువల్ల ఉన్నత విద్యను కొద్దిమందికి పరిమితం చేయకుండా ప్రతి సామాన్య విద్యార్థికి అందుబాటులోకి తీసుకురావడం భారతదేశ అభివృద్ధికి అత్యంత కీలకం. అయితే నేడు గ్రామీణ ప్రాంతాలు, పేద మరియు మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులు ప్రతిభ ఉన్నప్పటికీ ఆర్థిక పరిమితులు, అధిక ఫీజులు, వసతి సమస్యలు, నాణ్యమైన విద్యాసంస్థల కొరత వంటి కారణాలతో ఉన్నత విద్యకు దూరమవుతున్నారు. ఇది వ్యక్తిగత నష్టమే కాదు, దేశ ప్రతిభకు కూడా పెద్ద లోటు.భారతదేశంలో ఉన్నత విద్యా స్థూల ప్రవేశ నిష్పత్తి గత కొన్నేళ్లలో పెరుగుతున్నప్పటికీ, అది ఇంకా అభివృద్ధి చెందిన దేశాల స్థాయికి చేరుకోలేదు. జాతీయ విద్యా విధానం--2020 ప్రకారం 2035 నాటికి ఈ నిష్పత్తిని 50 శాతానికి పెంచాలని లక్ష్యంగా నిర్ణయించారు. అఖిల భారత ఉన్నత విద్యా సర్వే ప్రకారం ప్రస్తుతం ఈ నిష్పత్తి సుమారు 28 శాతం మాత్రమే ఉంది. అంటే పాఠశాల విద్య పూర్తిచేసిన యువతలో గణనీయమైన వర్గం ఉన్నత విద్యలోకి ప్రవేశించలేకపోతోందని అర్థం. ఈ పరిస్థితి మారకపోతే ప్రపంచ జ్ఞాన ఆర్థిక వ్యవస్థలో భారత్ తన పూర్తి సామర్థ్యాన్ని ప్రదర్శించడం కష్టమవుతుంది.ప్రస్తుతం ప్రైవేటు విద్యాసంస్థల్లో పెరుగుతున్న ఫీజులు సామాన్య కుటుంబాలకు భారంగా మారుతున్నాయి. చాలామంది విద్యార్థులు విద్యా రుణాలపై ఆధారపడడం లేదా చదువును మధ్యలోనే నిలిపివేయడం వంటి పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. ప్రతిభకు బదులుగా ఆర్థిక స్థితి విద్యను నిర్ణయించే పరిస్థితి ఏర్పడితే సామాజిక అసమానతలు మరింత తీవ్రమవుతాయి. విద్య ఒక వస్తువు కాదు; అది ప్రతి పౌరుడికి సమాన అవకాశాలు కల్పించే రాజ్యాంగ స్ఫూర్తికి ప్రతీక.గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు, పాలిటెక్నిక్‌లు, ఇంజినీరింగ్, నర్సింగ్, వృత్తి విద్యా కేంద్రాలను మరింత బలోపేతం చేయాలి. డిజిటల్ విద్యా వేదికలను విస్తరించి ప్రతి విద్యార్థికి నాణ్యమైన ఆన్‌లైన్ బోధన, డిజిటల్ గ్రంథాలయాలు, వర్చువల్ ప్రయోగశాలలు అందుబాటులోకి తీసుకురావాలి. విద్యార్థి వసతి గృహాలు, సురక్షిత రవాణా, విస్తృత ఉపకార వేతనాలు, తక్కువ వడ్డీతో విద్యా రుణాలు, ఆర్థికంగా బలహీన వర్గాలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి చర్యలు ఉన్నత విద్యలో ప్రవేశాన్ని గణనీయంగా పెంచగలవు.అదేవిధంగా ఉన్నత విద్య కేవలం డిగ్రీల ప్రదానానికి పరిమితం కాకుండా ఉపాధి అవకాశాలను పెంపొందించేలా ఉండాలి. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా పాఠ్యాంశాలను నవీకరించడం, నైపుణ్యాభివృద్ధి, పరిశోధన, నవకల్పన, స్టార్టప్‌ల ప్రోత్సాహం, ఇంటర్న్‌షిప్‌లు, పరిశ్రమ--విద్యాసంస్థల భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడం అత్యవసరం. విద్యార్థులు ఉద్యోగాలు వెతికే వారిగానే కాకుండా ఉద్యోగాలను సృష్టించే పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి విద్య దోహదపడాలి.మహిళలు, దివ్యాంగులు, గిరిజన ప్రాంతాల విద్యార్థులు, సామాజికంగా వెనుకబడిన వర్గాలకు ప్రత్యేక విద్యా మద్దతు అందించడం కూడా సమానంగా ముఖ్యం. భాషా అవరోధాలు, ప్రాంతీయ అసమానతలు, డిజిటల్ అంతరాలను తగ్గించే విధానాలు అమలు చేయాలి. మాతృభాషలో నాణ్యమైన ఉన్నత విద్యా బోధనకు ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా గ్రామీణ విద్యార్థుల ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. అంతేకాకుండా ప్రతి జిల్లాలో పరిశోధనా కేంద్రాలు, నైపుణ్యాభివృద్ధి హబ్‌లు, కెరీర్ మార్గదర్శక కేంద్రాలను ఏర్పాటు చేస్తే విద్యార్థులు ప్రపంచ స్థాయి అవకాశాలను సొంతం చేసుకునే సామర్థ్యాన్ని పొందుతారు.భారత్ ప్రపంచంలోనే అత్యంత యువ జనాభా కలిగిన దేశం. ఈ జనాభా దేశానికి జనాభా లాభాంశంగా మారాలంటే ఉన్నత విద్య అందరికీ చేరువ కావాలి. నైపుణ్యం కలిగిన యువత పెరిగితే దేశ ఉత్పాదకత పెరుగుతుంది, నిరుద్యోగం తగ్గుతుంది, పరిశోధనలకు ఊతం లభిస్తుంది, ఆవిష్కరణలు పెరుగుతాయి. ప్రపంచ విశ్వవిద్యాలయాలతో భాగస్వామ్యాలు, విదేశీ విద్యా అవకాశాలు, పరిశోధన నిధులు పెరగడం ద్వారా భారత ఉన్నత విద్యా వ్యవస్థ అంతర్జాతీయ స్థాయిలో మరింత పోటీతత్వాన్ని సంతరించుకుంటుంది.విద్యపై చేసే వ్యయం ఖర్చు కాదు; అది దేశ భవిష్యత్తుపై చేసే అత్యంత విలువైన పెట్టుబడి. సామాన్యుడి ఇంటి గడప దాటి ఉన్నత విద్య చేరినప్పుడే ప్రతిభకు నిజమైన గుర్తింపు లభిస్తుంది. జ్ఞానసమాజ నిర్మాణం, ఆర్థిక పురోగతి, సామాజిక సమానత్వం, ప్రపంచ పోటీలో భారత స్థానం మరింత బలపడాలంటే ఉన్నత విద్య ప్రతి యువకుడికి అందుబాటులో ఉండేలా ప్రభుత్వాలు, విద్యాసంస్థలు, పరిశ్రమలు, సమాజం సమిష్టిగా కృషి చేయాల్సిన సమయం ఆసన్నమైంది. "ప్రతి ప్రతిభావంతుడికి అవకాశమే అసలైన సమానత్వం" అనే సూత్రాన్ని ఆచరణలో పెట్టినప్పుడే అభివృద్ధి ఫలాలు సమాజంలోని ప్రతి వర్గానికీ చేరుతాయి. అదే నిజమైన వికసిత భారతానికి పునాది అవుతుంది.

## గోదావరి జిల్లాల తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

**మొదటిపేజీ తరువాయి -** పేర్కొన్నారు. మంగళగిరిలోని తన క్యాంప్ కార్యాలయంలో ఈ ప్రాజెక్టు పనుల పురోగతిపై ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు.తీరప్రాంతాల్లోని దాదాపు 33 లక్షల మంది ప్రజలకు సురక్షితమైన మంచినీటిని అందించడమే లక్ష్యంగా ఈ ప్రాజెక్టును రూపొందించినట్లు పవన్ వివరించారు. నిర్మాణ పనుల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ నాణ్యత విషయంలో రాజీ పడకూడదని అధికారులకు స్పష్టం చేశారు. నిర్దేశిత వ్యవధిలోనే కీలక నిర్మాణాలను పూర్తి చేసి, ప్రాజెక్టును సాధ్యమైనంత త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. తీరప్రాంత ప్రజల తాగునీటి భద్రతను నిర్ధారించడంలో జల్ జీవన్ మిషన్ కీలక పాత్ర పోషిస్తోందని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం కొనియాడారు.

## పోటెత్తుతున్న వరద.. వేగంగా నిండుతున్న శ్రీశైలం డ్యామ్

**మొదటిపేజీ తరువాయి -** సమయంలో 820 అడుగులుగా ఉన్న నీటిమట్టం, నిన్న సాయంత్రానికి 855.10 అడుగులకు చేరింది. ప్రస్తుతం డ్యామ్‌లో 92.048 టీఎంసీల నీరు నిల్వ ఉండగా, ఈ సాయంత్రానికి ఈ నిల్వలు 100 టీఎంసీల మార్కును దాటుతాయని ప్రాజెక్టు అధికారులు అంచనా వేస్తున్నారు.శ్రీశైలం జలాశయం: జూరాల నుంచి సోమవారం 2.21 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేయగా, రాత్రి సమయానికి శ్రీశైలానికి 1.55 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదైంది. రోజుకు లక్ష క్యూసెక్కులకు పైగా వచ్చే ఈ వరద ఉద్ధృతి మరో నాలుగైదు రోజులు కొనసాగవచ్చని శ్రీశైలం డ్యామ్ సీఈ కబీర్ బాషా తెలిపారు.ఎగువ కర్ణాటక ప్రాజెక్టులు: ఆలమట్టి డ్యామ్‌లోకి 1,25,855 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా, దిగువకు 1.50 లక్షల క్యూసెక్కులను వదులుతున్నారు. నారాయణపూర్ ప్రాజెక్టులోకి 1,28,954 క్యూసెక్కులు వస్తుండగా, 1,40,880 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.జూరాల ... తుంగభద్ర: నారాయణపూర్ నుంచి వస్తున్న నీటికి భీమా నది వరద జలాలు తోడవడంతో జూరాలకు ఏకంగా 1.92 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తోంది. వచ్చిన వరదను దృష్టిలో ఉంచుకొని జూరాల నుంచి 2,21,765 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. తుంగభద్ర డ్యామ్‌లోకి 57,785 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదైంది.నాగార్జునసాగర్: నాగార్జునసాగర్‌లో ప్రస్తుతం 136 టీఎంసీల నీరు నిల్వ ఉండగా, ఎగువ నుంచి 900 క్యూసెక్కులు వస్తున్నాయి. పులిచింతలలో 28.91 టీఎంసీల నీటినిల్వ ఉంది. ప్రకాశం బ్యారేజీలోకి 6,958 క్యూసెక్కులు చేరుతుండగా, 6,499 క్యూసెక్కులను సముద్రంలోకి విడుదల చేస్తున్నారు.

## పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో రక్తపాతం



**మొదటిపేజీ తరువాయి -** పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో (పీవోకే) జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అక్కడ తీవ్ర హింస, అశాంతి చోటుచేసుకుంటున్నాయి. నిరసనకారులపై పాక్ భద్రతా బలగాలు దాడులకు పాల్పడటం, మీడియాపై ఉక్కుపాదం మోపడం, ఇంటర్నెట్ సేవలను నిలిపివేయడంపై ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్, కమిటీ టు ప్రొటెక్ట్ జర్నలిస్ట్స్ (సీపీజే) వంటి అంతర్జాతీయ సంస్థలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశాయి. మానవ హక్కుల ఉల్లంఘనలపై వెంటనే దర్యాప్తు జరపాలని పాకిస్థాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి.రావల్ కోట్‌లో నిరసనకారులపై భద్రతా బలగాలు విచక్షణారహితంగా వ్యవహరించాయని ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ ఆరోపించింది. ఈ ఘటనలపై స్వతంత్ర విచారణ జరిపించాలని, నిలిపివేసిన ఇంటర్నెట్, మొబైల్ సేవలను వెంటనే పునరుద్ధరించాలని కోరింది. స్వతంత్ర పరిశీలకులను, మీడియాను ఆ ప్రాంతంలోకి అనుమతించాలని డిమాండ్ చేసింది.పీవోకేలో పత్రికా స్వేచ్ఛను దారుణంగా అణచివేస్తున్నారని సీపీజే ఆరోపించింది. ఆగస్టు 1న ఇస్లామాబాద్‌లో జర్నలిస్టులు రాజీ తాహిర్, మహమ్మద్ సైఫ్‌లను పోలీసు దుస్తుల్లో ఉన్న వ్యక్తులు అపహరించారని, వారి ఆచూకీ ఇప్పటికీ తెలియరాలేదని తెలిపింది. మరో జర్నలిస్ట్ రాజా ఇక్రామ్‌ను నిర్బంధించి, ఆ తర్వాత విడుదల చేశారని పేర్కొంది. జర్నలిస్టులను అక్రమంగా నిర్బంధిస్తే తక్షణమే విడుదల చేయాలని పాక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.ఈ నిరసనల్లో మృతుల సంఖ్య పెరుగుతోందని 'హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ పీవోజేకే' వెల్లడించింది. ఆదివారం నాటికి రావల్ కోట్, మీర్‌పూర్, ముజఫరాబాద్‌లలో జరిగిన హింసాత్మక ఘటనల్లో మొత్తం 80 మంది మరణించారని, వీరిలో నలుగురు పోలీసులు కూడా ఉన్నారని తన నివేదికలో పేర్కొంది.

# పేదరికం లేని సమాజం చూడాలనేది నా కల



**మొదటిపేజీ తరువాయి -** పేర్కొన్నారు.'సంపద పెరిగితే ఉపాధి పెరుగుతుంది. జీవన ప్రమాణాలు పెంచగలిగితేనే ప్రభుత్వానికి సంతృప్తి. సమాజంలో మార్పు తేవాలనే పీ4 కార్యక్రమం తీసుకొచ్చాం. దీనివల్ల 2.4 లక్షల కుటుంబాలకు సాయం అందుతోంది. ఆర్థిక అసమానతలు తగ్గించడమే ప్రథమ ప్రాధాన్యంగా పని చేస్తున్నాం. పేదరికం లేని సమాజం చూడాలనేది నా కల. మార్గదర్శి-బంగారు కుటుంబం నినాదం తీసుకొచ్చాం. ఎస్సీ, ఎస్టీ సంక్షేమ పథకాల అమలుకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నాం. బీసీ, మైనారిటీలకు పెద్దఎత్తున సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. మహిళా సంఘాలకు రూ.14,757 కోట్లతో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. 97 శాతం మహిళా సంఘాలు బ్యాంకు రుణాలు వినియోగించు కుంటున్నాయన్న ముఖ్యమంత్రి చంద్రబాబు.పాలన బాగుంటే దాని ఫలితాలు ప్రజా జీవితంలో ప్రస్ఫుటం అవుతాయన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడ్డాక బ్రాండ్ ఆంధ్ర పునరుద్ధరణకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు, రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొస్తు న్నామన్నారు. ఉమ్మడి ఏపీలో తలసరి ఆదాయం రూ.95,231గా ఉండేదని, విభజన తర్వాత తెలంగాణ తలసరి ఆదాయం రూ.1,24,104, ఏపీలో తలసరి ఆదాయం రూ.93,903 అని వివరించారు. ఈ పరిస్థితుల నుంచి సీఏజీఆర్ 13.5 శాతం వృద్ధి స్థాయికి చేరామన్నారు. 2019-24 మధ్య జీఎస్‌డీపీ వృద్ధిరేటు 3.18 శాతం తగ్గిందని, వృద్ధిరేటు తగ్గడంతో రూ.6.94లక్షల కోట్ల నష్టం జరిగిందని సీఎం వివరించారు.పొదుపు చేశాం: వైఎస్సార్సీపీ పాలనలో నీతి ఆయోగ్ నివేదిక చూస్తే జరిగిన ఆర్థిక విధ్వంసం తేటతెల్లం అవుతోందని సీఎం అన్నారు. పెండింగ్ బిల్లులు రూ.48,616 కోట్లు ఉంటే దానిని రూ.29,259 కోట్లకు తగ్గించాగలిగామని సీఎం స్పష్టం చేశారు. 370లోన్లపై చర్చలు జరిపి 1100 కోట్లు ఆదా చెయ్యగలిగామని మొత్తంగా రూ. 8600 కోట్లు పొదుపు చేశామని ముఖ్యమంత్రి వివరించారు.రాష్ట్రంలో భయం కరమైన పరిస్థితులు ఉండేవని సీఎం అన్నారు. ఒక విప్లవం కారణంగా 57 శాతం ఓట్లు వచ్చాయని, 2024లో ఎవరూ ఊహించని విధంగా ఎన్డీఏ గెలిచిందని అన్నారు. గొడవలు పడితే సాధించేది ఏమీ ఉండదని, కష్టపడి పనిచేస్తే ఫలితం పది రెట్లు ఉంటుందన్నారు. 2019 వైఎస్సార్సీపీ పాలనలో సంస్థలు రాలేదని వారి హయాంలో బ్రాండ్ ఆంధ్రా దెబ్బతిందని ధ్వజమెత్తారు. మూడు రాజధానులు అంటే షాక్‌కు గురయ్యామని ఎద్దేవా చేశారు.

## 36 దేశాల నుంచి 274 మంది నేరస్థుల్ని భారత్‌కు తీసుకొచ్చిన కేంద్రం

**మొదటిపేజీ తరువాయి -**
వివరించింది.హోం శాఖ గణాంకాల ప్రకారం అత్యధికంగా 2025లో పరారీలో ఉన్న 70 మంది నేరస్థుల్ని భారత్‌కు తీసుకొచ్చారు. 2026లో చూస్తే జులై వరకే ఏకంగా 45 మంది అప్పగింత పూర్తయింది. అంతకుముందు 2024 సంవత్సరంలో 43 మంది, 2023లో 37 మంది, 2022లో 40, 2021లో 23, 2020లో ఏడుగురు, 2019లో 9 మందిని భారత్‌కు తీసుకువచ్చినట్లు పేర్కొంది.భారత్‌కు రప్పించిన 274 మంది పరారైన నేరస్థులు వివిధ రకాల దారుణమైన నేరాలకు సంబంధించిన కేసుల్లో నిందితులుగా ఉన్నారు. వీరిలో 62 మంది హత్యలు, దోపిడీలు, హింసాత్మక నేరాల్లో నిందితులుగా ఉండగా, 53 మంది అత్యాచారాలు, పోక్సో కేసుల్లో; 42 మంది గ్యాంగ్‌స్టర్ కార్యకలాపాల్లో; 18 మంది మానవ అక్రమ రవాణా, కిడ్నాప్ కేసుల్లో నిందితులుగా ఉన్నారు. మరో 17 మంది ఉగ్రవాదం, దేశద్రోహం, నార్కో టెర్రర్ కేసుల్లో; 16 మంది డ్రగ్స్, చీటింగ్ కేసుల్లో నేరస్థులుగా ఉన్నారు. స్మగ్లింగ్, నకిలీ కరెన్సీ, సైబర్ నేరాల్లో 12 మంది, ఆర్థిక మోసాల కేసుల్లో 9 మంది నిందితులుగా ఉన్నారు.పరారీలోని నేరస్థుల్ని గుర్తించేందుకు కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ త్రిశూల్ చేపట్టింది. ఇక్కడ శాటిలైట్ లొకేషన్ వివరాలు, డిజిటల్ ఫుట్‌ప్రింట్లు, నిఘా వ్యవస్థల ఆధునిక సాంకేతికత సహాయంతో విదేశాల్లో పేర్లు, గుర్తింపులు మార్చుకొని దాక్కున్న నిందితుల్ని గుర్తించగలిగామని తెలిపింది. సీబీఐ, ఇంటెలిజెన్స్ బ్యూరో, రా ,విదేశాంగ శాఖ, నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో (ఎన్‌సీబీ), డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ జీఎస్టీ ఇంటెలిజెన్స్ , రాష్ట్ర పోలీసు శాఖలు సమన్వయంతో కలిసి పనిచేయడం వల్లే ఇది సాధ్యమైందని స్పష్టం చేసింది. దీనిని హోల్ ఆఫ్ గవర్న్‌మెంట్ విధానంగా అభివర్ణించింది.ఇంకా ఇంటర్‌పోల్ సహకారంతో గత మూడేళ్ల కాలంలో 501 కంటే ఎక్కువగా రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేయగా, 2026లోనే ఇప్పటివరకు 182 నోటీసులు జారీ అయ్యాయి. మరోవైపు దేశంలోని 1400 కంటే ఎక్కువ పోలీస్ ఏజెన్సీలను ఇంటర్‌పోల్‌తో అనుసంధానించేందుకు భారత్‌పోల్ ప్లాట్‌ఫామ్‌ను ప్రారంభించారు. దీని ద్వారా అంతర్జాతీయంగా సమాచార మార్పిడి సమయం గణనీయంగా తగ్గింది.అమెరికా నుంచి 26/11 ముంబయి దాడి నిందితుడు తహవ్వూర్ హుస్సేన్ రాణాను భారత్‌కు తీసుకురావడం దేశం సాధించిన అతిపెద్ద విజయాల్లో ఒకటని హోం శాఖ పేర్కొంది. క్లిష్టమైన ఉగ్రవాద కేసుల్లో భారత్ అనుసరించిన న్యాయపరమైన, దౌత్యపరమైన ప్రయత్నాలకు ఇది ఉదాహరణగా నిలిచిందని తెలిపింది. జమ్ముకశ్మీర్‌లో విదేశాల నుంచి నడిచే నార్కో- టెర్రరిజం నెట్‌వర్క్‌లను ఛేదించడంలోనూ ఈ చర్యలు కీలకంగా మారాయని తెలిపింది.పరారీలో ఉన్న నేరస్థులు కేవలం పాత కేసులకే పరిమితం కాదని, వారు దేశ భద్రత, ఆర్థిక స్థిరత్వం, శాంతి భద్రతలకు నిరంతర ముప్పుగా ఉంటారని హోం శాఖ స్పష్టం చేసింది. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో పరారీలో ఉన్న నేరస్థుల అప్పగింతను జాతీయ ప్రాధాన్యత అంశంగా తీసుకున్నట్లు తెలిపిన హోం శాఖ, ఇందులో భాగంగానే 2018లో ఫ్యూగిటివ్ ఎకనామిక్ అఫెండర్స్ చట్టాన్ని తీసుకొచ్చినట్లు గుర్తుచేసింది.

## ఏ నియోజకవర్గానికైనా స్థానిక ఎమ్మెల్యేనే బాస్



**మొదటిపేజీ తరువాయి -** సూర్యాపేట జిల్లా తుంగతుర్తి అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో నెలకొన్న అంతర్గత విభేదాలు, వర్గపోరు అంశంపై టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, పార్టీ పరిశీలకుడు జగ్గారెడ్డి తన సమగ్ర నివేదికను సిద్ధం చేశారు. మొత్తం 7 పేజీలతో కూడిన ఈ రిపోర్టును సీల్డ్ కవర్‌లో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌కు ఆయన అందజేశారు.తుంగతుర్తి నియోజకవర్గంలో ఇటీవల చోటుచేసుకున్న ఘర్షణలు, వర్గ విభేదాలపై గత పది రోజుల పాటు క్షేత్రస్థాయిలో పర్యటించి ఇరువర్గాలు, స్థానిక నాయకులు, కార్యకర్తల నుంచి అభిప్రాయాలను సేకరించినట్లు జగ్గారెడ్డి తెలిపారు. ఆ వివరాలన్నింటినీ క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే ఈ నివేదికను రూపొందించినట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన... ఏ నియోజకవర్గానికైనా స్థానిక ఎమ్మెల్యేనే 'ఫస్ట్ బాస్' అని, ఆ తర్వాతి స్థానంలోనే ఎంపీ, మంత్రులు ఉంటారని స్పష్టం చేశారు. అలాగే మూడో ప్రాధాన్యత డీసీసీ అధ్యక్షుడికి ఉంటుందని వ్యాఖ్యానించారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి సంబంధించిన వివాదాలు, ఇటీవల చోటుచేసుకున్న పరిణామాలను కూడా ఈ నివేదికలో పొందుపరిచామని చెప్పారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీకి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిలు ప్రధాన స్తంభాలని ఈ సందర్భంగా జగ్గారెడ్డి పేర్కొన్నారు.

## నామినేషన్ పత్రాలను రేవంత్ రెడ్డి సొంతంగా నింపగలరా?



**మొదటిపేజీ తరువాయి -** బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సీఎం చేసిన వ్యాఖ్యలు విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రుల ఆత్మస్థైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.విద్య పట్ల కనీస చిత్తశుద్ధి లేని వ్యక్తి విద్యాశాఖ మంత్రిగా ఉండటం ఏమాత్రం సరైనది కాదని విమర్శించారు. సీఎం వద్ద ఉన్న విద్యాశాఖ బాధ్యతలను వెంటనే మంత్రి శ్రీధర్ బాబుకు అప్పగిస్తే బాగుంటుందని సూచించారు. రాష్ట్రంలోని విద్యా వ్యవస్థను రేవంత్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించిన అరవింద్... ఎవరి సహకారం కూడా తీసుకోకుండా సీఎం నామినేషన్ పత్రాలనైనా సొంతంగా నింపగలరా? అని సవాల్ విసిరారు.రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి దారుణంగా తయారైందని... కనీసం బ్లాక్ బోర్డులు, చాక్ పీసులు, సరైన మరుగుదొడ్లు కూడా లేని దుస్థితి నెలకొందని మండిపడ్డారు. విద్యాశాఖ మంత్రిగా ఉన్న సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటివరకు ఒక్క ప్రభుత్వ పాఠశాలనైనా సందర్శించారా? అని ప్రశ్నించారు. ఉన్న పాఠశాలలను బాగుచేయడం వదిలేసి, కొత్త నిర్మాణాల పేరుతో కమీషన్లు దండుకోవడానికే ప్రాధాన్యత ఇస్తున్నారని ఆరోపించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఇప్పటికైనా విద్యా రంగానికి ప్రాధాన్యమిచ్చి సమస్యలను పరిష్కరించాలని ఎంపీ డిమాండ్ చేశారు.

## హైదరాబాద్‌లో 18 శాతానికి తగ్గిన వర్షపాతం లోటు

**తెలంగాణకు ఎల్లో అలర్ట్**

**వారం రోజుల క్రితం 34 శాతంగా ఉన్న లోటు**

**నగరంలో కొన్ని ప్రాంతాల్లో అధిక లోటు,**

**మరికొన్నిచోట్ల అదనపు వర్షపాతం**



తెలంగాణ వ్యాప్తంగా ఆగస్టు 10 వరకు ఎల్లో అలర్ట్ జారీ

గత వారం రోజులుగా కురుస్తున్న విస్తారమైన వర్షాలతో హైదరాబాద్ నగరానికి గణనీయమైన ఊరట లభించింది. వారం క్రితం 34 శాతంగా ఉన్న వర్షపాత లోటు ప్రస్తుతం 18 శాతానికి తగ్గింది. ప్రస్తుత రుతుపవనాల సీజన్‌లో ఇప్పటివరకు సాధారణంగా 297.7 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా, 245 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైందని తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రణాళిక సంస్థ (టీజీడీపీఎస్) గణాంకాలు వెల్లడిస్తున్నాయి.అయితే, నగరంలోని అన్ని ప్రాంతాల్లో వర్షపాతం ఒకే రీతిలో లేదు. తిరుమలగిరిలో 45 శాతం, సైదాబాద్‌లో 35 శాతం, మారేడ్‌పల్లిలో 31 శాతం, అంబర్‌పేటలో 27 శాతం, నాంపల్లి, చార్మినార్‌లలో 26 శాతం చొప్పున అత్యధిక లోటు నమోదైంది. మరోవైపు, గోల్కొండలో సాధారణం కంటే 19 శాతం, బహదూర్‌పురాలో 5 శాతం అధిక వర్షపాతం నమోదైంది. షేక్‌పేట, అమీర్‌పేట, ముషీరాబాద్, ఆసిఫ్‌నగర్ వంటి ప్రాంతాల్లో వర్షపాతం సాధారణ స్థాయికి చేరువలో ఉంది.ఇదిలా ఉండగా, రానున్న ఏడు రోజుల పాటు తెలంగాణవ్యాప్తంగా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) హెచ్చరించింది. అక్కడక్కడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో ఆగస్టు 10 వరకు 'ఎల్లో అలర్ట్' జారీ చేసింది. ఈ వర్షాలతో పాటు పిడుగులు పడే ప్రమాదం ఉందని, ఈదురుగాలులు బలంగా వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. వర్షాల ప్రభావంతో గరిష్ఠ ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టే అవకాశం ఉందని అంచనా వేసింది.

## హైదరాబాద్‌లో కల్తీ మసాలాల తయారీ కేంద్రాలపై దాడులు

**25 టన్నులకు పైగా సరుకు స్వాధీనం**

**13 మసాలా తయారీ కేంద్రాలపై మెరుపు దాడులు చేశామన్న సజ్జనార్**

**ఫ్యాబ్రిక్ డైలు, సింథటిక్ రంగులు ఉపయోగిస్తున్నారని వెల్లడి**

**కల్తీరాయుళ్లపై ఆహార భద్రత చట్టం కింద కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక**



భాగ్యనగరంలో కల్తీ మసాలా తయారీ కేంద్రాలే లక్ష్యంగా బృందాలు మెరుపు దాడులు నిర్వహించినట్లు హైదరాబాద్ సీపీ సజ్జనార్ వెల్లడించారు. ప్రజల నుంచి వచ్చిన సమాచారం ఆధారంగా చేపట్టిన ఈ ప్రత్యేక డ్రైవ్‌లో మొత్తం 13 మసాలా వ్యాపార సంస్థల్లో తనిఖీలు చేపట్టామని తెలిపారు. ఈ సోదాల్లో 25 టన్నులకు పైగా కల్తీ మసాలాలను స్వాధీనం చేసుకోవడంతో పాటు, ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశామని చెప్పారు. మైలార్‌దేవ్‌పల్లి, బాలాపూర్ పోలీస్ స్టేషన్లలో ఇప్పటివరకు మూడు కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు.తనిఖీల్లో వాము, జీలకర్ర, లవంగం, షాజీరా, ఆవాలు వంటి నిత్యం వాడే మసాలా దినుసుల్లో తీవ్రస్థాయిలో కల్తీ జరుగుతున్నట్లు గుర్తించామని సజ్జనార్ తెలిపారు. ఆకర్షణీయమైన మెరుపు, రంగు కోసం ఫ్యాబ్రిక్ డైలు, సింథటిక్ రంగులు, టాల్కమ్ పౌడర్, ఇండస్ట్రియల్ డైలు, రైస్ బ్రాన్ ఆయిల్‌ను వినియోగిస్తున్నారని వివరించారు. దాడుల సందర్భంగా సుమారు 89 టన్నుల ముడి పదార్థాలను సీజ్ చేసి, నమూనాలను ల్యాబ్ పరీక్షలకు పంపించామని తెలిపారు. కల్తీరాయుళ్లపై ఆహార భద్రత చట్టం కింద కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఇలాంటి రసాయనాలతో కూడిన కల్తీ మసాలాలు తీసుకోవడం వల్ల క్యాన్సర్, కాలేయం, మూత్రపిండాల వ్యాధులు, తీవ్రమైన అలర్జీలు, జీర్ణక్రియ సమస్యలు వచ్చే ప్రమాదముందని హెచ్చరించారు. ఎ-శీూూ బృందం ఏర్పడిన 140 రోజుల్లోనే 659 ప్రాంతాల్లో సోదాలు చేసి, 202 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశామని, మొత్తం 246 టన్నుల కల్తీ ఆహారాన్ని సీజ్ చేశామని వెల్లడించారు. నగరంలో కల్తీ ఆహారంపై ఎలాంటి అనుమానం వచ్చినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు.

# మెట్ పల్లి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ

**నేరాల నియంత్రణ, విజిబుల్ పోలీసింగ్, రోడ్డు ప్రమాదాల నివారణ పై ప్రత్యేక దృష్టి పెట్టాలి**

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**జగిత్యాల జిల్లా ప్రతినిధి, ( ప్రజా మంటలు) ఆగస్ట్ 04:** జగిత్యాల జిల్లాలోని పోలీస్ స్టేషన్ల పనితీరు, నేరాల దర్యాప్తు పురోగతి, ప్రజలకు అందిస్తున్న సేవలను పరిశీలించే క్రమంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మంగళ వారం మెట్ పల్లి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిధిలో నమోదైన కేసుల వివరాలు, పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతి, స్టేషన్ రికార్డుల నిర్వహణ, సిబ్బంది హాజరు వివరాలు, బీట్ వ్యవస్థ అమలు, రౌడీషీటర్లు, నేరస్తులపై నిఘా అంశాలను సమీక్షించారు. అలాగే స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, ప్రజలకు అందిస్తున్న సేవల పై ఎస్పీ గారు ప్రత్యేకంగా ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ..... ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని అన్నారు. ప్రజలకు భద్రతాభావం కల్పించడంలో విజిబుల్ పోలీసింగ్ కీలక పాత్ర పోషిస్తుందని కావున సిబ్బంది తమకు కేటాయించిన గ్రామాల పూర్తి సమాచారం సిబ్బంది అందరి దగ్గర ఉండాలని, గ్రామాల్లో ఎలాంటి సంఘటనలు జరిగినా పై అధికారులకు తక్షణమే తెలియజేయాలని సూచించారు.నేరాలను ముందుగానే అరికట్టే విధంగా ఇంటెలిజెన్స్ సేకరణ, బీట్ వ్యవస్థ, రాత్రి గస్తీ, వాహన తనిఖీలు, అనుమానిత వ్యక్తులపై నిఘా, సీసీ కెమెరాల వినియోగాన్ని మరింత సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లు, జైలు నుంచి విడుదలైన నేరస్థుల కదలికలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగంపై జీరో టాలరెన్స్ విధానాన్ని అమలు చేయాలని, గంజాయి, డ్రగ్స్, నిషేధిత పదార్థాల అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక నిఘా కొనసాగించాలని తెలిపారు. యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు గ్రామాలు, విద్యాసంస్థలు,




వ్యాపార సంస్థల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ఆన్‌లైన్ మోసాలు, ఓటీపీ, కేవైసీ, ఫేక్ ఇన్వెస్ట్‌మెంట్ యాప్‌లు, డిజిటల్ అరెస్ట్ వంటి మోసాలపై ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. రోడ్డు భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగంపై ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించాలని, ప్రమాదకర డ్రైవింగ్, మైనర్ల వాహనాల వినియోగం, మోడిఫైడ్ సైలెన్సర్ల పై చట్టపరమైన చర్యలు కొనసాగించాలని తెలిపారు.ఎస్పి వెంట డీఎస్పి రాములు , ఎస్.ఐ కిరణ్ కుమార్, రాజు నాయక్ సిబ్బంది ఉన్నారు.

# తల్లిపాలే శ్రీరామరక్ష

**యూపీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ డా.ఎలిజబెత్ రాణి**

**ఘనంగా ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు**



**సికింద్రాబాద్,ఆగస్ట్ 04 ( ప్రజామంటలు):** నవజాత శిశువుల సమగ్ర ఆరోగ్య రక్షణే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా ఆగస్టు 1 నుండి 7 వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. పసిపాపలకు తల్లిపాలు అందించడం వల్ల కలిగే అపరిమిత ప్రయోజనాలు, వాటి ప్రాముఖ్యతపై సమాజంలో విస్తృత అవగాహన కల్పించేందుకు ఈ ప్రత్యేక కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు మహ్మద్ గూడ, చిలకలగూడ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎలిజబెత్ రాణి తెలిపారు. ప్రసవం జరిగిన వెంటనే వచ్చే తొలి ముర్రిపాలు (కొలస్ట్రమ్) బిడ్డ ఆరోగ్యానికి అమృతం లాంటివని, అవి శిశువుకు మొదటి టీకాగా పనిచేసి రోగనిరోధక శక్తిని విశేషంగా పెంపొందిస్తాయని వివరించారు. ఈ వారోత్సవాలలో భాగంగా అన్ని అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల (పీహెచ్‌సీ) వద్ద ప్రత్యేక అవగాహన సదస్సులు, ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నారు. ఆసుపత్రులకు వచ్చే బాలింతలకు, గర్భిణులకు తల్లిపాల విశిష్టత, పాలిచ్చే సరైన పద్ధతులపై హెల్త్ వర్కర్లు, వైద్యులు ప్రత్యక్షంగా అవగాహన కలిగిస్తున్నారు. ప్రతి చిన్నారికి తొలి హక్కుగా ముర్రిపాలు దక్కేలా చూడాలని, తల్లిపాలతోనే బిడ్డకు ఆరోగ్యకరమైన, బలమైన భవిష్యత్తు సాధ్యమవుతుందని ఈ సందర్భంగా డాక్టర్ ఎలిజబెత్ స్పష్టం చేశారు.

# వ్యవసాయ కార్మికుల కోసం పాదయాత్ర ప్రారంభించిన జిల్లా ప్రధాన కార్యదర్శి కర్రే లక్ష్మణ్




**ఎల్కతుర్తి ఆగస్టు 4 ప్రజా మంటలు :** సిపిఐ పాదయాత్రలను వ్యవసాయ కార్మికులు విజయవంతం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం బి కే ఏం యు జిల్లా ప్రధాన కార్యదర్శి కర్రే లక్ష్మణ్ అధ్యక్షులు మునిగాల బిక్షపతి విజ్ఞప్తి చేశారు ఈనెల ఆరో తేదీ నుండి 14 తేదీ వరకు అనుమకొండ జిల్లాలోని అన్ని మండలాలు గ్రామాల విధిగా పాదయాత్ర కొనసాగుతుందని ఈ పాదయాత్రలో గ్రామ సమస్యలు తో పాటు ఎన్నికలు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ ఈ పాదయాత్రలు కొనసాగుతాయి ఈ పాదయాత్రను సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాసరావు గారు కాజీపేట మండల కేంద్రంలో ప్రారంభిస్తారని వారన్నారు చివరి రోజు వేయి స్తంభాల గుడి నుండి వరకు పబ్లిక్ గార్డెన్ వరకు ర్యాలీ కొనసాగి అక్కడ బహిరంగ సభ ఉంటుందని వారు అన్నారు కావున వ్యవసాయ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ పాదయాత్ర విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు

# విద్యార్థుల మృతి చాలా బాధాకరం

**మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల పరిహారం, ఇందిరమ్మ ఇల్లు మంజూరు.**

**విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకుంటాం..**

**రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



**ధర్మపురి / జగిత్యాల జిల్లా ప్రతినిధి, ( ప్రజా మంటలు) ఆగస్ట్ 04 :** జగిత్యాల జిల్లామల్యాల మండలం వడ్డెర కాలనీ ప్రభుత్వ స్కూల్ లో చదువుతున్న విద్యార్థులు మరణించడం బాధాకరమైన జరిగిన సంఘటనలు విచారణ జరిపించి వైద్యులపై చర్యలు తీసుకుంటామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.జగిత్యాల రూరల్ మండలం టీఆర్ నగర్ కి చెందిన సుశాంత్ 4వ తరగతి నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ కి చెందిన విష్ణు 5వ తరగతి విద్యార్థులు మల్యాల ఎస్సీ హాస్టల్ లో ఉంటూ వడ్డెర కాలని ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్నారని మంత్రి తెలిపారు. విద్యార్థులు బయటకు వెళ్లి ప్రమాదవశాత్తు నీటికుంటలో పడి మృతి చెందారని మంత్రి తెలిపారు. విద్యార్థుల మృతి పై రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.విద్యార్థుల మృతి చాలా బాధాకరమని జరిగిన సంఘటనపై పూర్తి స్థాయిలో విచారణ జరిపించి బాధ్యులపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి వివరించారు. మృతి చెందిన విద్యార్థుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం, కుటుంబంలో ఒకరికి అవుట్సోర్సింగ్ ఉద్యోగం ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వం తరపున ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చే విధానంగా చర్యలు తీసుకుంటామని విద్యార్థుల కుటుంబాలను ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా అండగా ఉంటామని మంత్రి లక్ష్మణ్ కుమార్ హామీ ఇచ్చారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

**సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలి**

**మల్లాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ**



**మల్లాపూర్ / జగిత్యాల జిల్లా ప్రతినిధి, ( ప్రజా మంటలు) ఆగష్టు 4:** జిల్లాలోని ప్రజలకు ప్రభుత్వ వైద్యులు మెరుగైన వైద్య సేవలు అందించాలనీ జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పేర్కొన్నారు. మల్లాపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను మంగళవారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి . సేవలు, ఐపీ సేవలు రికార్డ్స్ ల్యాబ్ రికార్డ్స్ ఐపీ రికార్డ్స్ మెడికల్ ఫార్మసి పరిశీలించారు. ఆసుపత్రిలో వైద్య సేవలను గురించి నేరుగా పేషంట్లని వివరాలు అడిగి తెలుసుకున్నారు.వైద్య సేవలు మెరుగు పరచాలని డాక్టర్లు సమయ పాలనఞ పాటించాలని, జిల్లా కలెక్టర్ ఆదేశించారు. రోజుకు ఎన్ని ఓ.పి.లను చూస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు.సామాజిక ఆరోగ్య కేంద్రంలో వర్షాకాలం వ్యాధుల పట్ల డెంగ్యూ, వైరల్ ఫీవర్లకు మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా పాముకాటు, కుక్క కాటు, కోతుల వల్ల ప్రమాదం జరిగితే అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. ఎక్స్పైర్ అయినటువంటి మెడిసిన్ ఉండకుండా చూసుకోవాలన్నారు. డాక్టర్లను పేషంట్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూడాలని సామాజిక ఆరోగ్య కేంద్రం ఆవరణలోని వున్న మంచినీటి సౌకర్యాలను ఎప్పటికప్పుడు నాణ్యతమైన వంట సామాగ్రి మంచి భోజనం అందించాలి ఆదేశించారు. ఈ పరిశీలనలో మెట్ పెల్లి ఆర్డీవో నరసింహ రావు, జిల్లా వైద్యాధికారి సుజాత, ఎమ్మార్వో, ఎంపిడివో, ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ముందు నిరసనలు హిందూ ధర్మాన్ని అవమానించడమే

**రాజకీయ స్వార్థంతోనే ప్రతిపక్షాల ఆరోపణలు**

**బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నలువాల తిరుపతి**



**జగిత్యాల జిల్లా ప్రతినిధి , ( ప్రజా మంటలు) ఆగస్ట్ 04:** అయోధ్య శ్రీరామ మందిరంలో విరాళాల వ్యవహారాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం ప్రతిపక్షాలు వక్రీకరిస్తూ పార్లమెంట్ లోపల, వెలుపల నిరసనలు చేపట్టడం కోట్లాది మంది హిందువుల మనోభావాలను దెబ్బతీసే చర్య అని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నలువాల తిరుపతి, జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యం విమర్శించారు.జగిత్యాల జిల్లా పార్టీ కార్యాలయంలో మంగళవారం సమావేశం నిర్వహించి ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రామమందిర విరాళాల్లో అవినీతి జరిగిందంటూ ఇండియా కూటమి చేస్తున్న ఆరోపణలు పూర్తిగా రాజకీయ ప్రేరేపితమైనవేనని అన్నారు. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఇప్పటికే ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)ను ఏర్పాటు చేసి పారదర్శకంగా విచారణ చేపట్టిందని, శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్టు ప్రతినిధులు కూడా నైతిక బాధ్యతతో రాజీనామా చేశారని గుర్తు చేశారు.విచారణ పూర్తికాకముందే అసత్య ప్రచారంతో భక్తులను తప్పుదోవ పట్టించడం సరికాదని, హిందూ విశ్వాసాలను రాజకీయాలకు వాడుకోవద్దని ప్రతిపక్షాలకు హితవు పలికారు. రామమందిరంపై అనవసర ఆరోపణలు చేసి ప్రజల్లో అపోహలు సృష్టించడం మానుకోవాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా కార్యాలయ కార్యదర్శి జంబర్తి దివాకర్, మాజీ ప్రధాన కార్యదర్శి రాగిళ్ల సత్యనారాయణ, ఇట్నేని రమేశ్, గర్వందుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గడువులోపు నిర్మాణ పనులు పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

**వాల్గొండలో రూ. 3 కోట్లతో పుష్కర ఘాట్లు, రహదారి నిర్మాణం**

**పలు అభివృద్ధి నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**



**మల్లాపూర్ / జగిత్యాల జిల్లా ప్రతినిధి, ( ప్రజా మంటలు) ఆగస్ట్ 04:** మల్లాపూర్ మండలం పాత ధామ్ రాజ్ పల్లి గ్రామంలో నిర్మాణ దశలో కొనసాగుతున్న గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులను, వాల్గొండ గ్రామంలో చేపట్టబోయే రూ. 3 కోట్లతో రహదారి పనులను సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మంగళ వారం పరిశీలించారు.పాత దామరాజపల్లి గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవనం పనులను నాణ్యతతో వేగవంతం పూర్తి చేయాలని నిర్ధారించిన గడువు లోపు వినియోగంలోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.వాల్గొండ గ్రామంలో ఇతర అభివృద్ధి పనులతో పాటు ఆర్ అండ్ బి రహదారి మీదుగా శ్రీ త్రికూట రామలింగేశ్వర స్వామి ఆలయం వరకు, అక్కడి నుండి గోదావరి నది వరకు రూ.3 కోట్ల అంచనా వ్యయంతో రహదారి నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ రహదారి నిర్మాణం పూర్తయితే ఆలయానికి రానున్న పుష్కరాలకు వచ్చే భక్తులు, స్థానిక రైతులు, గ్రామ ప్రజలకు రాకపోకలు సులభతరం అవుతాయని, పర్యాటకాభివృద్ధికి కూడా దోహదపడుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, చేపట్టే ప్రతి అభివృద్ధి పనిని నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# జగిత్యాలకు వచ్చిన సిద్ధప్ప వంశీయులు

**బొందుకూరి ఇంటిలో బస - భక్తులకు ఆశీస్సులు**



**జగిత్యాల జిల్లా ప్రతినిధి, ( ప్రజా మంటలు) ఆగస్ట్ 04:** శ్రీ పోతులూరి వీర బ్రహ్మం గారి శిష్యుడు సిద్ధప్ప వంశీయులు అయిన 8వ తరానికి చెందిన శ్రీ శ్రీ సిద్ధయ్య ముడి మాల ఆచార్యులు వారి కుమారుడు ముడిమాల చిన్న సిద్ధయ్య ఆచార్యుల వారు వారి పర్యటనలో భాగంగా మంగళ వారం జగిత్యాల కు వచ్చారు. స్థానిక బొందుకూరి శ్రీనివాస్ గృహంలో కాసేపు గడిపారు. ఆ కుటుంబ సభ్యులను, హాజరైన భక్తులను ఆశీర్వదించారు.అక్కడికి విచ్చేసిన భక్తులను ఉద్దేశించి వారు మాట్లాడారు. సిద్ధయ్య వంశ చరిత్ర గురించి భక్తులకు తెలియజేశారు. ఈ సందర్భంగా భక్తులు వారిని ఘనంగా సత్కరించారు. భక్తులతో కలిసి సామాజిక సమరసతా వేదిక చిత్ర పటాలను ఆవిష్కరించారు. సామాజిక సమరసతా వేదిక కరీంనగర్ సంయోజక్ చిట్ల గంగాధర్, గాయకురాలు వంగల శ్యామల, బొందుకూరి నరేందర్, తుమ్మనపల్లి తిరుపతి, మండలోజు బ్రహ్మానందం, రవి తేజ తదితరులు పాల్గొన్నారు.

# ఈ.వీ.ఎం గోదాము తనిఖీ

**భద్రత ఏర్పాట్లు, సిసి కెమెరాల పనితీరులను పరిశీలించిన జిల్లా కలెక్టర్**




**జగిత్యాల జిల్లా ప్రతినిధి, ( ప్రజా మంటలు), ఆగష్టు 04:** సాధారణ తనిఖీ లో భాగంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు మంగళవారం జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ దరూర్ క్యాంప్ లో గల ఈవీఎం లను భద్రపరిచిన గోదామును తనిఖీ చేషారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూప్రతినెల ఈవీఎం లను తనిఖీ చేయడం జరుగుతుందని గోడౌన్ లోని యంత్రాల భద్రత, సిసి కెమెరాల పనితీరు, సాంకేతికపరమైన అంశాలను సమగ్రంగా పరిశీలించడం జరిగిందని తెలిపారు.గోదాము వద్ద ఎలాంటి లోపాలు లేకుండా పటిష్టమైన భద్రత ఉండాలని, నిత్యం అప్రమత్తతతో పర్యవేక్షించాలని సిబ్బందికి సూచించారు.ఈ పర్యవేక్షణలో జిల్లా అదనపు కలెక్టర్ బి. ఎస్ లత, జగిత్యాల అర్బన్ ఎమ్మార్వో రామ్మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# చేనేత దినోత్సవ వాల్ పోస్టర్ ఆవిష్కరణ



**సికింద్రాబాద్, ఆగస్టు 04 (ప్రజా మంటలు):** సికింద్రాబాద్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆగస్టు 7న నిర్వహించనున్న జాతీయ చేనేత దినోత్సవ వాల్ పోస్టర్‌ను సంఘం అధ్యక్షులు మంద జగన్, జాతీయ చేనేత అధ్యక్షులు డాక్టర్ చిక్క దేవదాసు ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కార్యక్రమ విజయవంతానికి చేపట్టాల్సిన ఏర్పాట్లు, అతిథుల ఆహ్వానం, సభ నిర్వహణ, వేదిక అలంకరణ, సభ్యుల బాధ్యతల విభజన, ప్రచార కార్యక్రమాలు మరియు స్వాగత ఏర్పాట్లపై సుదీర్ఘంగా చర్చించి కార్యాచరణను ఖరారు చేశారు.జాతీయ చేనేత దినోత్సవం కేవలం ఒక ఉత్సవం మాత్రమే కాదని, దేశంలో చేనేత కళాకారులు అందిస్తున్న అమూల్యమైన సేవలు, వారి కృషిని గుర్తు చేసుకునే గౌరవప్రదమైన సందర్భంగా నిలుస్తుందని నాయకులు పేర్కొన్నారు. పద్మశాలి సమాజం చేనేత రంగానికి అందించిన విశిష్ట సేవలను భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు మంద వెంకటస్వామి, వైట్ల వెంకటాద్రి, బొమ్మ నరేందర్, మంద ఈశ్వర్, పెండం మనోహర్, చింతకింది మల్లేష్, భోగ సంజీవ్ కుమార్, స్వర్గం బాబురావు, మంద మురళి, ఆమంచ మార్కండేయ, చెరుపల్లి సంజీవ్ కుమార్, ఆనందాస్ కరుణాకర్, ఒగ్గు శ్రీధర్, గబ్బెట రాజు, ఆమంచ రాము, కర్నాటి ఆనంద్, తౌటం సతీష్, తిరుమల రవి, శామల శివకుమార్, పులి శివ, తిరుమల సంతోష్, వల్లపు మురళి, బత్తుల లవ కుమార్, పాపయ్య, శ్రీనివాస్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నెక్లెస్ ప్రైడ్ గేటెడ్ కమ్యూనిటీలో ప్రత్యేక పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలి

**బిజెపి వినతి**



**సికింద్రాబాద్, ఆగస్టు 04 (ప్రజా మంటలు):** బన్సీలాల్ పేట డివిజన్ లోని నెక్లెస్ ప్రైడ్ గేటెడ్ కమ్యూనిటీలో ప్రత్యేక పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని భారతీయ జనతా పార్టీ బన్సీలాల్‌పేట్ డివిజన్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు 62-సనత్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (ఈఆర్ఓ) ఎ. సుజాతను మంగళవారం కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ... బన్సీలాల్‌పేట్ డివిజన్ పరిధిలోని నెక్లెస్ ప్రైడ్ గేటెడ్ కమ్యూనిటీలో 434 ఫ్లాట్లు ఉన్నాయని, దాదాపు 1,200 నుండి 1,300 మంది నివాసితులు ఇక్కడ నివసిస్తున్నారని తెలిపారు. భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) మార్గదర్శకాల ప్రకారం 1,200 కంటే ఎక్కువ మంది ఓటర్లు ఉన్న హైరైజ్ భవనాలు, గేటెడ్ కమ్యూనిటీలలో ప్రత్యేక పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసే అవకాశం ఉందన్నారు. వృద్ధులు, మహిళలు, ఉద్యోగులు దూరప్రాంతాలకు వెళ్లకుండా, ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు అలాగే ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు నెక్లెస్ ప్రైడ్ ఆవరణలోనే పోలింగ్ బూత్ ఏర్పాటు చేయడం ఎంతైనా అవసరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు వై. సురేష్ కుమార్, బన్సీలాల్‌పేట్ డివిజన్ అధ్యక్షులు రామంచ మహేష్, డివిజన్ ప్రధాన కార్యదర్శి బంధం కిరణ్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంగమూతు శ్రీనివాస్, జిల్లా మీడియా కో-ఆర్డినేటర్ ఎలకొండ శ్రీనివాస్ ముదిరాజ్, నెక్లెస్ ప్రైడ్ గేటెడ్ కమ్యూనిటీ అధ్యక్షుడు యాదగిరి, ప్రసాద్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిని కాపాడమంటే కేసులా?

**బీఆర్ఎస్ నాయకులు మన్నే క్రిశాంక్**

**బిఆర్ఎస్ నాయకులపై పోలీసు కేసు నమోదు**




**సికింద్రాబాద్,ఆగస్ట్ 04 ( ప్రజామంటలు):** కంటోన్మెంట్ పరిధిలోని రూ. 800 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరడమే కాకుండా, అందులో షాపింగ్ మాల్ నిర్మాణం వద్దని, 6,000 ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలని ఎంఆర్‌వోకు వినతిపత్రం ఇచ్చేందుకు వెళ్లిన బిఆర్ఎస్ నాయకులపై కేసులు నమోదు చేయడం కలకలం రేపింది. ప్రభుత్వ భూ ఆక్రమణను అడ్డుకునేందుకు యత్నించిన ఎనిమిది మంది బీఆర్ఎస్ కీలక నాయకులపై కార్ఖానా పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ 211/2026 నంబరుతో కేసు నమోదు చేశారు.కంటోన్మెంట్ పరిధిలోని సర్వే నంబర్ 157/1 లో ఉన్న సుమారు 8 ఎకరాల విలువైన ప్రభుత్వ భూమిని రక్షించాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రం సమర్పించడానికి వెళ్లిన సందర్భంగా ఈ ఘటన జరిగింది. పోలీసులు బిఎన్ఎస్ (దీచీూ) సెక్షన్లు 223, 126(2), తీ/ష 3(5)దీచీూ తో పాటు 21/76 సీపీ యాక్ట్ కింద కేసులు నమోదు చేశారు.ఈ కేసులో కంటోన్మెంట్ నియోజకవర్గ సభ్యత్వ ఇంచార్జ్ మన్నె క్రిశాంక్ (ఏ1), మాజీ కార్పొరేషన్ చైర్మన్ గజ్జల నగేష్ (ఏ2), అసెంబ్లీ పోటీ చేసిన అభ్యర్థి నివేదిత (ఏ3), బోయిన్‌పల్లి మాజీ మార్కెట్ చైర్మన్ టిఎన్ శ్రీనివాస్ (ఏ4), మాజీ బోర్డు సభ్యులు జక్కుల మహేశ్వర్ రెడ్డి (ఏ5), నలిని కిరణ్ (ఏ6), పాండు యాదవ్ (ఏ7), శ్యామ్ కుమార్ (ఏ8) లను నిందితులుగా చేర్చారు. రూ. 800 కోట్ల ప్రజా ఆస్తిని కాపాడేందుకు పోరాడుతున్న తమపై కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరితంగా అక్రమ కేసులు బనాయించిందని బిఆర్ఎస్ నాయకులు మన్నే క్రిశాంక్ మండిపడ్డారు.

# వరంగల్‌లో పోలీసు బైక్‌తో ర్యాపిడో సేవలు?

**సోషల్ మీడియాలో వైరల్ వీడియో**



**వరంగల్, ఆగస్టు 4 (ప్రజా మంటలు):** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పోలీసులకు కేటాయించిన బ్లూ కోట్ వాహనాన్ని ర్యాపిడో సేవలకు వినియోగిస్తున్నట్లు కనిపిస్తున్న ఓ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.వీడియోలో కనిపిస్తున్న వ్యక్తిని ప్రశ్నించగా, "ఈ బైక్ మా ఫ్రెండ్ కానిస్టేబుల్ ఇచ్చాడు" అని సమాధానం చెప్పినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ ఘటనపై నెటిజన్లు తీవ్రంగా స్పందిస్తూ, ప్రభుత్వ విధుల కోసం కేటాయించిన పోలీసు వాహనాలను వ్యక్తిగత లేదా వాణిజ్య అవసరాలకు ఉపయోగించడం నిబంధనలకు విరుద్ధమని అభిప్రాయపడుతున్నారు.అయితే, వైరల్ అవుతున్న వీడియో ప్రామాణికత, ఘటన జరిగిన పరిస్థితులు, సంబంధిత వ్యక్తుల వివరాలపై అధికారికంగా ఇంకా ఎలాంటి ధృవీకరణ వెలువడలేదు.ఈ వ్యవహారంపై పోలీసు ఉన్నతాధికారులు విచారణ చేపట్టి, వాస్తవాలు నిర్ధారించిన అనంతరం బాధ్యులపై ఎలాంటి చర్యలు తీసుకుంటారన్నది ఆసక్తికరంగా మారింది.

# ఫిర్యాదు చేసేందుకు వెళ్లిన అంగన్‌వాడీ టీచర్లతో ఎస్ఐ దురుసు ప్రవర్తన? బాధితుల ఆరోపణలు




**మహబూబాబాద్, ఆగస్టు 04 (ప్రజా మంటలు):** మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం దొనకొండ గ్రామంలో విధులు నిర్వహిస్తున్న అంగన్‌వాడీ టీచర్ ఆవుల మంజుల, హెల్పర్ వెంకటలక్ష్మి తమను వేధించిన వ్యక్తిపై ఫిర్యాదు చేసేందుకు దంతాలపల్లి పోలీస్ స్టేషన్‌కు వెళ్లగా, అక్కడ ఎస్ఐ రవికుమార్ తమతో దురుసుగా ప్రవర్తించారని ఆరోపించారు.బాధితుల కథనం ప్రకారం, మహిళలమని కూడా చూడకుండా ఎస్ఐ తమను తన ఛాంబర్‌లోకి పిలిచి బూతులు తిట్టడమే కాకుండా, తమ భర్తలను కూడా అసభ్య పదజాలంతో దూషించాడని తెలిపారు. అంతేకాకుండా, "తొక్కి చంపుతాం" అంటూ బెదిరింపులకు పాల్పడ్డాడని ఆరోపిస్తూ జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు.ఈ ఘటనతో తీవ్ర మనస్తాపానికి గురైన అంగన్‌వాడీ టీచర్ ఆవుల మంజుల స్పృహ కోల్పోవడంతో కుటుంబ సభ్యులు ఆమెను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.అనంతరం బాధితులు తొర్రూరు సీఐ గణేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. తమను అవమానించిన ఎస్ఐ రవికుమార్‌పై వెంటనే సస్పెన్షన్ చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో తీవ్ర నిర్ణయాలు తీసుకునే పరిస్థితి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ఘటనపై పోలీసు శాఖ నుంచి అధికారిక స్పందన వెలువడాల్సి ఉంది. బాధితుల ఆరోపణలపై విచారణ అనంతరం వాస్తవాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

# నీలోఫర్‌లో బాలింతలకు కనీస వైద్య సౌకర్యాలు లేవు

**తెలంగాణ రక్షణ సేన మహిళా విభాగం ఆందోళన**



**హైదరాబాద్, ఆగస్టు 04 (ప్రజా మంటలు):** హైదరాబాద్‌లోని నీలోఫర్ ఆసుపత్రిలో బాలింతలు, గర్భిణులకు కనీస వైద్య సౌకర్యాలు అందడం లేదని తెలంగాణ రక్షణ సేన మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు పడాల మనోజ గౌడ్ ఆరోపించారు. ఆసుపత్రిలోని పరిస్థితులను పరిశీలించేందుకు వెళ్లిన తమ నాయకులను సెక్యూరిటీ సిబ్బంది అడ్డుకోవడంతో పాటు, ఫొటోగ్రాఫర్లు, మీడియా ప్రతినిధుల కెమెరాలు, మైకులు లాక్కునే ప్రయత్నం చేశారని ఆమె విమర్శించారు.మంగళవారం నీలోఫర్ ఆసుపత్రిని సందర్శించిన తెలంగాణ రక్షణ సేన మహిళా నాయకులు మాట్లాడుతూ, ఆసుపత్రిలో ఒక్కో పడకపై ముగ్గురు రోగులను ఉంచుతున్నారని, బాలింతలను కుర్చీల్లో కూర్చోబెట్టి చికిత్స అందించడం అత్యంత దురదృష్టకరమని అన్నారు. పరిస్థితులు సక్రమంగా ఉంటే తమను ఎందుకు అడ్డుకున్నారని ప్రశ్నించారు.నీలోఫర్ ఆసుపత్రిలో నెలకొన్న పరిస్థితులపై రాష్ట్ర ప్రభుత్వంలోని మహిళా మంత్రులు స్పందించి వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రక్షణ సేన మహిళా నాయకులు డిమాండ్ చేశారు. బాలింతలు, గర్భిణులకు తగిన వైద్య సదుపాయాలు, మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ, అవసరమైతే ప్రభుత్వంపై మరింత ఒత్తిడి తీసుకువస్తామని హెచ్చరించారు.

# ఏడుగురు పేకాట రాయుళ్ళ అరెస్ట్



**జగిత్యాల జిల్లా ప్రతినిధి, ( ప్రజా మంటలు ) ఆగస్ట్ 04:** జగిత్యాల జిల్లా కథలాపూర్ మండల కేంద్రంలో పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను ఎస్సై రవికిరణ్ మంగళ వారం అరెస్ట్ చేశారు.కథలాపూర్ మండలం తాండ్రియాల గ్రామంలో పేకాట ఆడుతున్న ఏడుగురి సమాచారం కథలాపూర్ పోలీసులకు అందింది. చాకచక్యంగా వ్యవహరించిన పోలీసులు పకడ్బందీ వ్యూహంతో పేకాట స్థావరం పై దాడి చేశారు. పేకాట ఆడుతున్న ఏడుగురిని అదుపులోకి తీసుకొనివారి నుండి రూపాయలు 7115/- నగదు, 6 సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కథలాపూర్ ఎస్సై రవి కిరణ్ తెలిపారు.

# ఇందిరమ్మ ఇంటి కోసం అప్లై చేసుకోవాలా

**సులభంగా మీ మొబైల్ తోనే దరఖాస్తు చేసుకోండి**
**ఇందిరమ్మ ఇంటి కోసం ఎలా అప్లై చేసుకోవాలో తెలియట్లేదా**
**అధికారుల చుట్టూ తిరిగి అలసిపోయారా**
**సులభంగా సోషల్ మీడియాలో అప్లికేషన్ పూర్తి**
**ఇలా చేస్తే ఎవరికీ డబ్బు చెల్లించాల్సిన పనిలేదు**



ఇందిరమ్మ ఇళ్ల పథకం గురించిన సమాచారాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు ప్రభుత్వ యంత్రాంగం సాంకేతికతను పూర్తిస్థాయిలో వినియోగిస్తోంది. ఒకరకంగా చెప్పాలంటే సాంకేతిక పునాదిపై ఈ ఇందిరమ్మ గృహ నిర్మాణ కార్యక్రమాన్ని రూపొందించేందుకు సమష్టి కృషి జరుగుతోంది. సోషల్ మీడియా ద్వారా సమాచారాన్ని పంచుకోవడం వల్ల, ప్రజలు మధ్యవర్తులపై ఆధారపడకుండా సొంతంగా దరఖాస్తు చేసుకునే వీలు కలుగుతోంది. మొబైల్ ఫోన్ నుండే దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేసేలా సదుపాయం కల్పించడమే కాకుండా, సందేహాలను నివృత్తి చేసుకోవడానికి ఫోన్ ద్వారా సహాయం కూడా అందుబాటులో ఉంది. ఇలా సులభంగా దరఖాస్తు చేసుకోండి గతంలో ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలంటే కుటుంబ వివరాలన్నింటితో కూడిన, తహసీల్దార్ ధ్రువీకరించిన పత్రాలను సమర్పించాల్సి వచ్చేది. ఈ పత్రాలను పొందడానికి పంచాయతీ, మండల కార్యాలయాలు, మీ సేవ కేంద్రాలు, కారోబార్ (గ్రామ సహాయకుడు), పంచాయతీ కార్యదర్శి, తహసీల్దార్ వంటి అధికారుల చుట్టూ పదేపదే తిరగాల్సి ఉండేది. దీనికోసం తరచుగా రాజకీయ నాయకుల సహాయం కోరాల్సి వచ్చేది. హైదరాబాద్ వంటి నగరాల్లోని చాలా మంది నివాసితులకు తమ ప్రాంతం ఏ మండలం పరిధిలోకి వస్తుందో తెలియకపోవడంతో, వివిధ కార్యాలయాల చుట్టూ తిరగడానికి రెండు, మూడు రోజులు పని మానుకోవాల్సి వచ్చేది. ఈ ఇబ్బందులను అధిగమించడానికి, అధికారులు మొబైల్ ఫోన్ల ద్వారానే ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తు చేసుకునే విధానాన్ని ప్రవేశపెట్టారు. స్మార్ట్‌ఫోన్‌లు లేని అర్హులైన వారి కోసం మీ సేవ కేంద్రాలు, కలెక్టరేట్ల వద్ద ప్రత్యేక సహాయ కేంద్రాలను అంటే హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేశారు.ఎవరికీ డబ్బు చెల్లించాల్సిన అవసరం లేకుండా డబ్బు ఆశ చూపించి, ఇళ్లు ఇప్పిస్తామని చెప్పే వారిని నమ్మవద్దని, ఎవరికీ ఎలాంటి డబ్బు చెల్లించవద్దని ప్రజలకు సూచిస్తూ అధికారులు ఇన్‌స్టాగ్రామ్ ఖాతా ద్వారా ప్రచారం చేస్తున్నారు.80969 58096 నంబర్‌కు వాట్సాప్ ద్వారా కూడా దరఖాస్తులను సమర్పించవచ్చని వారు ప్రకటించారు.ఎవవ-ంవజవెబ్‌సైట్ ద్వారా కూడా దరఖాస్తులు సమర్పించవచ్చు.ఇంటి మొత్తం విస్తీర్ణం, కార్పెట్ ఏరియాకు సంబంధించిన వివరాలను సోషల్ మీడియాలో పంచుకున్నారు.దరఖాస్తుదారుల సందేహాలను నివృత్తి చేయడానికి టోల్-ఫ్రీ నంబర్ 1800 599 5991 అందుబాటులో ఉంది. సాధారణ విచారణల కోసం 040-24603572 నంబర్‌ను సంప్రదించవచ్చు.సొంతగా దరఖాస్తు చేసుకునే వారికి సహాయపడేందుకు, దరఖాస్తు ప్రక్రియను వివరించే వీడియోను ఇన్‌స్టాగ్రామ్ రీల్ రూపంలో పంచుకున్నారు.టోల్-ఫ్రీ, ఎంక్వైరీ లైన్ల ద్వారా ప్రజలు అడిగే ప్రశ్నలకు, అలాగే తమ ఇన్‌స్టాగ్రామ్ పేజీలో చేసే వ్యాఖ్యలకు సమాధానంగా వారు మరుసటి రోజే వీడియోల ద్వారా స్పందిస్తున్నారు.ప్రభుత్వం ఉపయోగించనున్న నిర్మాణ సాంకేతికతను వివరించడానికి, ఆ సాంకేతికతతో నిర్మించిన ఇళ్లు ఎలా ఉంటాయో ప్రజలకు చూపించడానికి వారు రీల్స్‌ను ఉపయోగిస్తున్నారు.అధికారులు, సిబ్బంది సొంతంగా సమాధానాలు ఇవ్వడం ద్వారా ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందిస్తున్నారు.క్యూర్ అంటే హైదరాబాద్ అర్బన్ అగ్లోమరేషన్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి 2026 ఆగస్టు 10 చివరి తేదీ.ఇందిరమ్మ ఇళ్లు పొందడానికి ఎవరు అర్హులు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్లు పొందాలంటే తెలంగాణలోనే శాశ్వత నివాసితులై ఉండాలి.సొంతిల్లు లేని పేదలు, ఆర్థికంగా వెనకబడిన వర్గాల వారు దీనికి అర్హులు.దరఖాస్తుదారులు కుటుంబంలో పక్కా ఇల్లు కలిగి ఉండకూడదు.తెల్ల రేషన్ కార్డు లేదా నిరు పేదరికంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారై ఉండాలి.ప్రజాపాలన సర్వే లేదా స్థానిక ఇందిరమ్మ కమిటీల ద్వారా అర్హులుగా గుర్తించి ఉండాలి.

# తెలుగు రాష్ట్రాల మధ్య వారధి

**ఖమ్మం-దేవరపల్లి గ్రీన్‌ఫీల్డ్ హైవేపై ప్రయాణించిన మంత్రి అంతా ఓకే**
**జాతీయ రహదారుల ఏర్పాటు ఎంతో సంతృప్తిని ఇస్తోందన్న మంత్రి తుమ్మల**
**నూతన రహదారులతో ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రగతి బాట పడుతుందని హర్షం**
**రహదారుల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు వెల్లడి**



ఖమ్మం-దేవరపల్లి గ్రీన్‌ఫీల్డ్ నేషనల్ హైవే తెలుగు రాష్ట్రాల మధ్య వారధిగా నిలుస్తోందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు పేర్కొన్నారు. నూతనంగా నిర్మించిన రహదారిపై సోమవారం కొంత దూరం ప్రయాణించి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఖమ్మం నగర పాలక సంస్థ శివారు ధంసలాపురం వద్ద రహదారి ఎగ్జిట్ సమీపంలో విలేకరులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. తన సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో జాతీయ రహదారుల ఏర్పాటు అనే అంశం ఎంతో సంతృప్తిని ఇస్తోందని ఆనందం వ్యక్తం చేశారు. నూతన రహదారులతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రగతి బాటలు వేగంగా పడుతాయని అభిప్రాయపడ్డారు. ఖమ్మంకు సహజమైన రింగు రోడ్డు : జాతీయ రహదారులకు సహకరించిన ప్రధాని మోదీకి ప్రత్యేక కృతజ్ఞతలను తుమ్మల తెలిపారు. కేంద్ర రోడ్డు, రవాణా శాఖల మంత్రి నితిన్ గడ్కరీ, ఖమ్మం జిల్లా కలెక్టర్‌గా పని చేసి కేంద్ర సర్వీసులో రిటైర్డ్ అయిన అధికారి గిరిధర్ సహకారంతోనే ఈ ప్రతిష్ఠాత్మక రహదారికి శ్రీకారం చుట్టామని గుర్తు చేసుకున్నారు. అమరావతి-నాగ్‌పూర్ జాతీయ రహదారి నిర్మాణం పూర్తయితే ఖమ్మం సిటీకి సహజ సిద్ధమైన రింగు రోడ్డు ఏర్పాటవుతుందని చెప్పారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పారిశ్రామిక, పర్యాటక రంగాల పురోగతికి కొత్తగూడెం వయా ఇల్లెందు నుంచి హైదరాబాద్ నేషనల్ హైవే ఎంతో ప్రముఖ పాత్ర పోషిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమేశ్ రెడ్డి, తుపాకుల యలగొండ స్వామి, పైడి వెంకటేశ్వర రావు, బొమ్మిశెట్టి రమేశ్, ఆళ్ల అంజిరెడ్డి, ఆలపాటి ప్రసాద్ పాల్గొన్నారు.ఖమ్మర్ శీ దేవరపల్లి గ్రీన్‌ఫీల్డ్ హైవే విశేషాలు .సూర్యాపేట నుంచి వచ్చే వాహనాలు ఖమ్మం జిల్లాలోకి రాగానే తెల్దారుపల్లి దగ్గర ఉన్న టోల్ గేట్ ద్వారా గ్రీన్ ఫీల్డ్ హైవేపైకి ప్రవేశిస్తాయి. చివరగా దేవరపల్లి సమీపంలో నిష్క్రమణ (ఎగ్జిట్) గేటు నుంచి దిగుతాయి.ఖమ్మం నుంచి దేవరపల్లి మధ్యలో ఉండే ప్రధాన పట్టణాల దగ్గర హైవే కింద మరో తొమ్మిది టోల్ ప్లాజాల నుంచి కూడా గ్రీన్ ఫీల్డ్ హైవేపైకి ఎంట్రీ, ఎగ్జిట్ కావచ్చు.ఈ గ్రీన్ ఫీల్డ్‌పై సాధారణ హైవేల మాదిరిగా టోల్ ట్యాక్స్ వసూలు చేయరు. వాహనం ప్రవేశం నుంచి నిష్క్రమణ వరకు ఉండే దూరాన్ని బట్టి మాత్రమే వసూలు చేస్తారు. ఉదాహరణకు ఓఆర్ఆర్ తరహాలో ఉంటుంది.హైవే పొడవునా ప్రతి కిలోమీటరుకు ఒక సీసీ కెమెరాను అమర్చారు. వందనం, చౌడవరం సమీపంలో భారీ గూడ్స్ వాహనాలు నిలిపేలా ట్రక్ లే బైలు కూడా ఏర్పాటు చేశారు.ఈ హైవేకు అమరావతి నుంచి నాగ్‌పూర్ వెళ్లే మరో గ్రీన్ ఫీల్డ్ హైవే వందనం-కొదుమూరు దగ్గర అనుసంధానమవుతుంది. ఇక్కడ కూడా రెండు హైవేల రవాణాకు అంతరాయం కలగకుండా క్లోవల్ లీఫ్ రోడ్డు నిర్మించారు. దీని ద్వారా పరస్పరం ఒక హైవే నుంచి మరో హైవేకు సులభంగా మారొచ్చు.ఈ హైవేపై వాహనాన్ని బట్టి 80, 100 కిలోమీటర్ల స్పీడుతో ప్రయాణించొచ్చు.తగ్గనున్న 56 కిలోమీటర్ల దూరం : ఈ గ్రీన్ ఫీల్డ్ రహదారిని ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా, పంట పొలాల మీదుగా తక్కువ సమయంలో గమ్యాన్ని చేరుకునేలా రూపొందించారు. దీని కోసం 162.04 కిలోమీటర్ల మేర 4 వరుసల రోడ్డును నిర్మాణం చేశారు. ఇందులో ఖమ్మం జిల్లాలోనే 105 కిలోమీటర్లు కాగా, 3 ప్యాకేజీల్లో రూ.2,213.91 కోట్లతో భారీ ఖర్చుతో నిర్మాణం చేపట్టారు. దీనివల్ల హైదరాబాద్ నుంచి విశాఖపట్నం వెళ్లే ప్రయాణికులకు సుమారు 56 కిలోమీటర్ల మేర దూరం తగ్గనుంది. పనుల పరిశీలన పూర్తి కావడంతో అతి త్వరలోనే ఈ జాతీయ రహదారిని జాతికి అంకితం చేయనున్నారు.ఒకట్రెండు రోజుల్లో అందుబాటులోకి! : ఈ హైవేలో సంవత్సరం కిందటే అండర్ పాస్‌లు, రహదారులు పూర్తయ్యాయి. ఆర్వోబీల వల్ల దీని ప్రారంభానికి జాప్యం నెలకొంది. ఇటీవల ఎడమ వైపు ఉన్న ఆర్వోబీ నిర్మాణం పూర్తవడంతో వాహనాల రాకపోకలకు అనుగుణంగా ఉందో లేదో తెలుసుకోవడానికి అధికారులు లోడ్ టెస్టింగ్ చేస్తున్నారు. ఇది పూర్తయితే మిగతా పెండింగ్ పనులు పూర్తి చేయాలని చూస్తున్నారు. ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు తొలుత ఆగస్టు 1నే హైవేపై రాకపోకలు ప్రారంభించాలని భావించారు. కానీ అది సాధ్యం కాలేదు. తాజాగా మంత్రి తుమ్మల పనులను పరిశీలించిన నేపథ్యంలో మరో ఒకట్రెండు రోజుల్లో అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందని అంతా భావిస్తున్నారు.

# శాంతిస్తున్న గోదావరి ప్రవాహం తగ్గినా లంక గ్రామాలకు చుట్టుముట్టూ వరదే

**ధవళేశ్వరం వద్ద క్రమంగా తగ్గుతున్న వరద ప్రవాహం.ఒకటో ప్రమాద హెచ్చరిక ఉపసంహరణ**
**కొనసాగుతున్న జలదిగ్బంధం.పడవల్లోనే లంక వాసుల రాకపోకలు**



గోదావరికి ఎగువ నుంచి ప్రవాహం తగ్గింది. దీంతో ధవళేశ్వరం బ్యారేజీ వద్ద మొదటి ప్రమాద హెచ్చరికను ఉపసంహరించారు. ప్రస్తుతం బ్యారేజీ వద్ద నీటిమట్టం 11.5 అడుగులకు చేరింది. సముద్రంలోకి 9.73 లక్షల క్యూసెక్కుల వరద నీరు వెళ్తోంది. అయినా కోనసీమ జిల్లాను వరద చుట్టుముట్టే ఉంది. లంక గ్రామాలు జలదిగ్బంధంలోనే ఉన్నాయి. రాకపోకలకు పడవలే దిక్కుగా ఉన్నాయి. వేలాది ఎకరాల్లో పంటలు నీటమునిగాయి.శాంతిస్తున్న గోదావరి ఒకటో ప్రమాద హెచ్చరిక ఉపసంహరణ ముంపులోనే లంక గ్రామాలు అయినవిల్లి మండలంలోని పలు లంక గ్రామాలను వరద వీడటం లేదు. లంకల ప్రజలు పడవలపైనే రాకపోకలు సాగిస్తున్నారు. అయినవిల్లిలంక, వీరవల్లిపాలెం, అద్దంకివారి లంక, కొండుకుదురు లంకగ్రామాలు వరద గుప్పిట్లోనే ఉన్నాయి. కొండుకుదురు లంకలోని ఆర్ల అక్కమ్మ తల్లి ఆలయాన్ని వరద చుట్టుముట్టింది. గౌతమీ గోదావరి నదిలో వరద పెరుగుతుండటంతో కోటిపల్లి కుమ్మరి సావరం వద్ద ఏటిగట్టు బలహీనపడింది. ఏటిగట్టును పటిష్ఠం చేసేందుకు అధికారులు ఇసుక బస్తాలను సిద్ధం చేశారు. తాత్కాలిక చర్యలతో సరిపెట్టకుండా రివెట్‌మెంట్‌ను నిర్మించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. +శీఱుఝుతీఱ ఖీశ్రీశీశీం అఅ ఖశీఱుంవవమ్ము : పి.గన్నవరం మండలం చాకలిపాలెం సమీపంలోని కనకాయలంక కాజ్‌వే ముంపులోనే ఉంది. ధవళేశ్వరం బ్యారేజ్ నుంచి సముద్రంలోకి విడిచిపెట్టే వరద 6 లక్షల క్యూసెక్కులకు తగ్గితే కానీ కనకాయలంక కాజ్‌వే ముంపు నుంచి బయటపడే అవకాశం ఉండదు. అప్పటిదాకా గ్రామస్థులు మరపడవలను ఆశ్రయించక తప్పని పరిస్థితి నెలకొంది. వశిష్ట వైనతేయ, గౌతమి, వృద్ధ గౌతమి గోదావరి నది పాయలు పొంగి ప్రవహిస్తుండటంతో వరద ఉధృతంగానే కొనసాగుతోంది.లంకభూముల్లోని ఉద్యాన పంటలు ముంపు బారినపడ్డాయి. పి.గన్నవరం, మామిడికుదురు, ముమ్మిడివరం, అయినవిల్లి, కొత్తపేట, రావులపాలెం, మలికిపురం సహా పలు మండలాల్లో సుమారు వెయ్యి ఎకరాల విస్తీర్ణంలో కూరగాయల పంటలు, అరటితోటలు జలమయమయ్యాయి. ముమ్మిడివరం మండలం పరిధిలోని గురజాపులంక, కూనలంక, లంకాఫ్ ఠాణేలంక గ్రామాలు జలదిగ్బంధమయ్యాయి. కె.గంగవరం మండలంలో 5000ల ఎకరాల్లోని కూరగాయల పంటలు నీటమునిగాయి.వరద తగ్గుముఖం పడుతున్న ప్రాంతాల్లో సహాయక చర్యలు ముమ్మరం చేశారు. ఈ మేరకు కోనసీమ జిల్లా కలెక్టర్ మహేశ్‌కుమార్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. వరద అనంతర సహాయక, పునరుద్ధరణ చర్యలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ముంపు ప్రాంతాల్లో యుద్ధ ప్రాతిపదికన పారిశుద్ధ్య పనులు చేపట్టాలన్నారు. ప్రజలకు సురక్షిత తాగునీరు అందించేలా చూడాలని తెలిపారు. తాగునీటి సమస్యలను 4 నుంచి 5 గంటల్లోగా పూర్తిగా పరిష్కరించాలని స్పష్టంచేశారు. ముంపు ప్రాంతాల్లో మరో రెండు రోజుల పాటు వైద్య శిబిరాలు కొనసాగించాలని పేర్కొన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు క్షేత్రస్థాయిలోనే అందుబాటులో ఉండాలని కలెక్టర్ ఆదేశాలిచ్చారు.మరోవైపు తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లి మండలం త్యాజంపూడిలో బర్ల, మురుగు వాగుపై అడ్డంగా తూరలు పెట్టడంతో సుమారు వంద ఎకరాల వరి పంట నీట మునిగిందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేశారు. కోరుమామిడి గ్రామానికి చెందిన ఓ రైతు ఎలాంటి అనుమతులు లేకుండా తూరలతో అడ్డుగా వంతెన నిర్మించడంతో 3 లైంగిక దాడి ఆరోపణలు.. హైకోర్టులో రేగా కాంతారావు పిటిషన్ తనపై నమోదైన కేసును కొట్టివేయాలని హైకోర్టును ఆశ్రయించిన బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి లైంగిక దాడి చేసి, రూ. 5 లక్షలు తీసుకున్నారని యువతి ఫిర్యాదు.ఈ ఆరోపణలు అవాస్తవమని, తన ప్రతిష్ఠను దెబ్బతీసే కుట్ర అని కాంతారావు వాదన.నాలుగేళ్ల నాటి ఘటనపై ఇప్పుడు ఫిర్యాదు చేయడం చట్టవిరుద్ధమన్న మాజీ ఎమ్మెల్యే.తనపై నమోదైన కేసును కొట్టివేయాలని కోరుతూ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. లైంగిక దాడి, మోసం ఆరోపణలతో హైదరాబాద్‌లోని పంజాగుట్ట ఉద్యోగం ఇప్పిస్తానని, టీవీ ఛానల్ ఏర్పాటుకు సహకరిస్తానని నమ్మించి రేగా కాంతారావు తనపై లైంగిక దాడికి పాల్పడ్డారని ఓ యువతి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అంతేకాకుండా, తన వద్ద నుంచి రూ.5 లక్షలు తీసుకుని తిరిగి ఇవ్వకుండా మోసం చేశారని ఆమె తన ఫిర్యాదులో పేర్కొన్నారు. బాధితురాలి ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేశారు.అయితే, ఈ ఆరోపణలను రేగా కాంతారావు తన పిటిషన్‌లో తోసిపుచ్చారు. రాజకీయ, వ్యక్తిగత కారణాలతో తన ప్రతిష్ఠను దెబ్బతీసేందుకే ఈ తప్పుడు కేసు బనాయించారని ఆయన పేర్కొన్నారు. నాలుగేళ్ల క్రితం జరిగినట్లు చెబుతున్న ఘటనలపై ఇప్పుడు ఫిర్యాదు చేయడం చట్టవిరుద్ధమని, అందువల్ల ఈ ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలని ఆయన కోర్టును కోరారు.ఈ పిటిషన్ ఆగస్టు 5వ తేదీన జస్టిస్ బి.ఆర్. మధుసూదన్ రావు ధర్మాసనం ముందు విచారణకు వచ్చే అవకాశం ఉంది.రోజులుగా పంట నీటమునిగిందని వారు ఆరోపించారు.

# నిమ్స్‌లో 1000 రోబోటిక్ సర్జరీలు దేశంలోనే కొత్త రికార్డ్

**మూడేళ్ల లోపే ఈ మైలురాయిని అందుకున్న ఆసుపత్రి.ప్రభుత్వ ఆసుపత్రుల్లో దేశంలోనే**
**ఇదొక కొత్త బెంచ్‌మార్క్.90 శాతం సర్జరీలు ఆరోగ్యశ్రీ, సీఎంఆర్ఎఫ్ కింద ఉచితంగా**
**నిర్వహణ.నిమ్స్ బృందాన్ని అభినందించిన సీఎం రేవంత్ రెడ్డి, ఆరోగ్య మంత్రి దామోదర**



హైదరాబాద్‌లోని నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (నిమ్స్) వైద్య రంగంలో అరుదైన మైలురాయిని అధిగమించింది. మూడేళ్ల కంటే తక్కువ వ్యవధిలోనే 1000 రోబోటిక్ శస్త్రచికిత్సలను విజయవంతంగా పూర్తి చేసినట్లు తెలంగాణ ప్రభుత్వం సోమవారం ప్రకటించింది. దేశంలోని ప్రభుత్వ ఆరోగ్య సంస్థల్లో ఇదొక నూతన రికార్డు అని, సామాన్యులకు సైతం అత్యాధునిక రోబోటిక్ వైద్య సేవలను అందుబాటులోకి తీసుకువచ్చామని ప్రభుత్వం పేర్కొంది.ఈ అద్భుత ఘనత సాధించిన నిమ్స్ డైరెక్టర్, యూరాలజీ అండ్ రీనల్ ట్రాన్స్‌ప్లాంటేషన్ విభాగం సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ రాహుల్ దేవరాజ్‌తో పాటు యూరాలజీ, సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ, సర్జికల్ ఆంకాలజీ, అనస్థీషియాలజీ, నర్సింగ్, ఆపరేషన్ థియేటర్ సిబ్బందిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి (నిమ్స్ పాలకమండలి అధ్యక్షుడు) ప్రత్యేకంగా అభినందించారు.మొత్తం 1000 శస్త్రచికిత్సలలో యూరాలజీ విభాగం 590, సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ 248, సర్జికల్ ఆంకాలజీ 162 సర్జరీలు నిర్వహించాయి. వీటిలో 90 శాతానికి పైగా ఆపరేషన్లను ఆరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) పథకాల ద్వారా ఉచితంగా అందించడం గమనార్హం. రాడికల్ ప్రోస్టేటెక్టమీ, రాడికల్ సిస్టెక్టమీ, క్లిష్టమైన రోబోటిక్ రీనల్ ట్రాన్స్‌ప్లాంటేషన్ వంటి అత్యంత సంక్లిష్టమైన శస్త్రచికిత్సలను వైద్య బృందం విజయవంతంగా పూర్తి చేసింది.రోబోటిక్ శస్త్రచికిత్సల వల్ల కచ్చితత్వం మెరుగుపడుతుందని, శస్త్రచికిత్స అనంతరం నొప్పి, రక్తస్రావం తగ్గడంతో పాటు రోగులు వేగంగా కోలుకుని డిశ్చార్జ్ అయ్యే అవకాశం ఉంటుందని వైద్యులు తెలిపారు. సామాన్య పౌరులకు అత్యుత్తమ వైద్య సేవలను చేరువ చేయడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొంటూ నిమ్స్ బృందాన్ని ప్రశంసించారు

# జలాశయాల్లోకి క్రమంగా పెరుగుతున్న వరద నీరు

**రైతుల్లో చిగురిస్తున్న ఆశలు.వంద టీఎంసీల చేరువలో శ్రీశైలం జలాశయం**
**సగం నిల్వలకు దగ్గరగా తుంగభద్ర.గోదావరికి భారీగా వచ్చిన వరదగోదావరి**
**నుంచి ఇప్పటికే సముద్రంలోకి చేరిన 306 టీఎంసీలు**



ఇన్నాళ్లూ వెలవెల బోయిన జలాశయాల్లోకి క్రమంగా వరద ప్రవాహాలు చేరుతున్న వేళ రైతుల్లో ఆశలు చిగురుస్తున్నాయి. తెలుగు రాష్ట్రాలకు కీలకమైన శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతోంది. 100 టీఎంసీల చేరువలో ఉంది. తుంగభద్ర జలాశయానికీ భారీ వరద ప్రవాహం వస్తోంది. గోదావరి నుంచి ఇప్పటికే 306 టీఎంసీల నీరు సముద్రంలోకి కలిసిపోయింది.తీవ్ర ఎల్‌నినో పరిస్థితులతో ఆందోళన చెందుతున్న రైతులకు కృష్ణా ఎగువ జలాశయాలు కాస్త ఆశలు కలిగిస్తున్నాయి. ఆలమట్టి జలాశయంలోకి ఈ సీజన్‌లో ఇప్పటి వరకు 178.87 టీఎంసీల నీరు చేరింది. పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 123.081 టీఎంసీలు, ప్రస్తుతం 119.9 టీఎంసీల మేర నిల్వ చేస్తూ మిగిలిన నీటిని దిగువకు వదిలేస్తున్నారు. నారాయణపూర్ లోకి 92.22 టీఎంసీలు వచ్చాయి. పూర్తి నీటి నిల్వ 33.313 టీఎంసీలే. ఈ జలాశయంలోనూ 29.49 టీఎంసీలు నిల్వ చేసి మిగిలిన నీటిని దిగువకు వదులుతున్నారు.జలాశయాల్లోకి క్రమంగా పెరుగుతున్న వరద నీరు - రైతుల్లో చిగురిస్తున్న ఆశలు వంద టీఎంసీల చేరువలో శ్రీశైలం జలాశయం: తెలంగాణలోని జూరాల జలాశయం పూర్తి స్థాయి నిల్వ సామర్థ్యం 9.66 టీఎంసీలు. 7.44 టీఎంసీల మేర నిల్వ చేస్తూ, ఆపై ప్రవాహాన్ని శ్రీశైలానికి వదిలిపెడుతున్నారు. తెలుగు రాష్ట్రాలకు కీలకమైన శ్రీశైలం జలాశయంలో ప్రస్తుతం 93.58 టీఎంసీల నీరు ఉంది. మంగళవారం 100 టీఎంసీలకు చేరుకోనుంది. పూర్తి స్థాయిలో నిండాలంటే 215.807 టీసీఎంసీలకు చేరుకోవాలి. ఎగువ నుంచి లక్షా 60 వేల 537 క్యూసెక్కుల ప్రవాహం వస్తోంది. అలమట్టి, నారాయణపూర్, జూరాల జలాశయాలు నిండిపోయి నీరు దిగువకు వదులుతున్నారు.సగం నిల్వలకు దగ్గరగా తుంగభద్ర: తుంగభద్ర జలాశయం పూర్తి స్థాయి నీటి నిల్వ 105.788 టీఎంసీలు. ప్రస్తుతం 44.19 టీఎంసీలకు చేరింది. నదీ పరివాహక ప్రాంతాల్లో మూడు రోజుల నుంచి విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. శివమొగ్గ జిల్లా శృంగేరి వద్ద తుంగా నది గేట్లన్నీ ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. ఆ జలాలు నేరుగా తుంగభద్ర నదిని చేరుకోవడంతో జలాశయంలో నీటి మట్టం క్రమంగా పెరుగుతోంది. రోజూ కనీసం 6 టీఎంసీల వరకు నీటి నిల్వలు పెరుగుతున్నాయి.గోదావరికి భారీగా వచ్చిన వరద: సాధారణంగా ఖరీఫ్ లో గోదావరి డెల్టా వ్యవస్థకు నీటి సమస్యలు ఎదురైన సందర్భాలు అరుదు. ఈ ఏడాది సీలేరు నుంచి బైపాస్ చేసి నీళ్లు మళ్లించాల్సిన పరిస్థితులు ఎదురయ్యాయి. జులై తొలి రోజుల్లో గోదావరిలో ప్రవాహం కరవైంది. అయితే జులై చివరిలో గోదావరికి ఎగువ నుంచి వరద ప్రవాహం మొదలైంది.ఈ సీజన్‌లో ఇప్పటి వరకు అత్యధికంగా 14 లక్షల 61 వేల క్యూసెక్కుల వరద నీరు ధవళేశ్వరం కాటన్ బ్యారేజీని తాకింది. గోదావరిపై నీరు నిల్వ చేసే అవకాశం లేకపోవడంతో వచ్చిన నీరు వచ్చినట్టు సముద్రంలోకి వదిలేస్తున్నారు. పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా ఇప్పటి వరకు 14.46 టీఎంసీల గోదావరి జలాలను కృష్ణా డెల్టాకు తరలించారు. ధవళేశ్వరం కాటన్ బ్యారేజీ నుంచి 306 టీఎంసీల నీరు సముద్రంపాలయ్యింది.ఏలేరు జలాశయం పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 24.11 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 8.62 టీఎంసీలతో ఉంది. పురుషోత్తపట్నం ఎత్తిపోతల ద్వారా ఏలేరులోకి గోదావరి వరద జలాలను మళ్లిస్తున్నారు.

# మరో అంతర్జాతీయ స్థాయి సదస్సుకు ముస్తాబైన భాగ్యనగరం

**హైదరాబాద్ లో నేటి నుంచి బ్రిక్స్ సమావేశాలు.నేటి నుంచి బ్రిక్స్ దేశాల అవినీతి నిరోధక**
**సమావేశాలు.భారత్ అధ్యక్షత వహిస్తున్న బ్రిక్స్-2026కు అత్యంత ప్రాధాన్యత.సరిహద్దులు**
**దాటిన అవినీతి నిర్మూలనపై బ్రిక్స్ దేశాల చర్చలు**




మరో అంతర్జాతీయ స్థాయి సదస్సుకు విశ్వనగరం హైదరాబాద్ ముస్తాబైంది. నేటి నుంచి బ్రిక్స్ దేశాల అవినీతి నిరోధక కార్యాచరణ సమావేశాలు హైదరాబాద్‌లో జరగనున్నాయి. బ్రిక్స్-2026కు భారత్ అధ్యక్షత వహిస్తున్న నేపథ్యంలో ఈ సదస్సుకు అత్యంత ప్రాధాన్యత సంతరించు ంకుంది. అవినీతి నిర్మూలన, ఆర్థిక నేరస్థుల అప్పగింత, పారదర్శక పాలన వంటి కీలక అంశాలపై బ్రిక్స్ దేశాల ప్రతినిధులు చర్చలు చేయనున్నారు.సభ్యదేశాల ప్రతినిధులతో సదస్సు : భారత్ అధ్యక్షతన జరుగుతున్న బ్రిక్స్-2026 అవినీతి నిరోధక కార్యాచరణ బృందం నిర్వహించే రెండో సమావేశాలకు హైదరాబాద్ ఆతిథ్యం ఇస్తోంది. “ఆర్థిక స్థిరత్వం, సహకారం, ఆవిష్కరణ, సుస్థిరత కోసం నిర్మాణం” అనే ఇతివృత్తంతో నేటి నుంచి రెండు రోజుల పాటు ఇవి జరగనున్నాయి. కేంద్ర ప్రభుత్వ సిబ్బంది, ట్రైనింగ్ విభాగం సెక్రటరీ రచన షా ఈ సమావేశాలను ప్రారంభిం చనున్నారు. సదస్సుకు బ్రిక్స్ సభ్యదేశాల ప్రతినిధులతో పాటు, విధాన రూపకర్తలు, నిపుణులు, లా ఎన్‌ఫోర్స్‌మెంట్ సంస్థల ప్రతినిధులు హాజరు కానున్నారు. జూన్‌లో వర్చువల్‌గా జరిగిన మొదటి సమావేశం ఫలితాల ఆధారంగా తదుపరి కార్యాచరణను రూపొందిం చనున్నారు.హైదరాబాద్‌లో నేటి నుంచి బ్రిక్స్ సమావేశాలు.అవినీతి కేసుల పరారీలో నిందితుల అప్పగింత : ఈ సదస్సులో ముఖ్యంగా సరిహద్దులు దాటిన అవినీతిని అరికట్టడం, పాలనలో పారదర్శకతను పెంపొందించడంపై బ్రిక్స్ సభ్యదేశాలు విస్తృతంగా చర్చించనున్నాయి. అవినీతి కేసుల పరారీలో ఉన్న నేరస్థుల అప్పగింత, నేరస్థుల ఆచూకీ గుర్తించడంలో దేశాల మధ్య సహకారాన్ని మరింత బలోపేతం చేసుకోనున్నాయి. అలాగే డిజిటల్ ఆస్తులు, ఫిన్‌టెక్ రంగాల్లో తలెత్తుతున్న అవినీతి ఘటనలను ఎదుర్కోవడంలో దేశాలు తమ అనుభవాలు, ఉత్తమ పద్ధతులను గురించి పంచుకోనున్నాయి. ముఖ్యంగా ఆవిష్కరణ, టెక్నాలజీ ఆధారిత వ్యవస్థల ద్వారా నైతిక పరిపాలన అనే అంశంపై రేపు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.

# సింగరేణి సిగలోకి మరో గని

**‘పీకేఓసీ-2’తో 25 ఏళ్ల పాటు నిరంతరాయ బొగ్గు ఉత్పత్తికి భరోసా .సింగరేణికి ఇటీవలే దక్కిన**
**తాడిచర్ల-2 బొగ్గు గని.తాజాగా వేలంలో దక్కిన మణుగూరు డీప్ సైట్ బ్లాక్.చివర్లో జెన్‌కో**
**వైదొలగడంతో టెండర్ ఏకగ్రీవం.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ఏరియాలోని పీకేఓసీ-2 బొగ్గు గని కేటాయింపుపై ఉత్కంఠ వీడింది. దీని కోసం సింగరేణి, జెన్‌కో సంస్థలు బిడ్‌లు వేయగా, బ్లాకు సింగరేణికే దక్కింది. సోమవారం జరిగిన వేలం ప్రక్రియలో జెన్‌కో టెండర్ ప్రక్రియ నుంచి వైదొలడంతో సింగరేణికే పీకేఓసీ-2 బ్లాక్ దక్కింది. కొత్త బ్లాకు సింగరేణికి దక్కడంపై సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.నామినేషన్ పద్ధతిలో తాడిచర్ల-2 కేటాయింపు : నల్ల బంగారాన్ని వెలికితీస్తూ సిరులు పండించే సింగరేణికి ఇటీవలే తాడిచర్ల-2 బొగ్గు గని దక్కింది. ఎలాంటి వేలం లేకుండా నామినేషన్ పద్ధతిలో ఈ బొగ్గు గనిని కేంద్రం సింగరేణికి కేటాయించింది. ఉత్పత్తి పడిపోతూ ఉద్యోగాలు తగ్గిపోతున్న పరిస్థితుల్లో తాడిచర్ల-2 గని కేటాయింపు సింగరేణికి కొత్త ఊపిరి పోసినట్లైంది. ఇక మణుగూరు డీప్ సైట్ బ్లాక్ సైతం వేలంలో సింగరేణికి దక్కింది.సోమవారం జరిగిన వేలం ప్రక్రియలో జెన్‌కో టెండర్ ప్రక్రియ నుంచి వైదొలగగా సింగరేణికి ‘ప్రకాశం ఖని ఓపెన్ కాస్ట్- పీకేఓసీ’ బ్లాక్ దక్కింది. కేంద్ర నిబంధనల ప్రకారం ఓవరాల్ గ్రేడ్-9 టన్ను ధరపై అధికంగా చెల్లించే వారికి బ్లాక్ దక్కుతుంది. టన్ను ధర రూ.2,850 ఉండగా దానిపై 6.5 శాతం అదనంగా చెల్లిస్తామంటూ కోట్ చేయడంతో ఈ బ్లాక్ సింగరేణిని వరించింది.పీకేఓసీ-2ను దక్కించుకున్న సింగరేణి.25 ఏళ్ల పాటు నడవనున్న గని : పి.కె.ఓ.సి-2 డిప్‌సైడ్ కోల్ బ్లాక్‌లో 180 మిలియన్ టన్నుల వరకు బొగ్గు రిజర్వులు ఉన్నాయి. ఏడాదికి 6 మిలియన్ టన్నుల చొప్పున 25 ఏళ్ల పాటు ఈ గని నడుస్తుంది. దాదాపు 2 వేల మందికి కొత్తగా ఉద్యోగావకాశాలు లభిస్తాయి. ఇక్కడ దొరికే జీ-8 బొగ్గు కారణంగా మొత్తం రూ.43 వేల కోట్లకు పైగా ఆదాయం వస్తుంది. అందులో రాష్ట్ర సర్కారుకు రూ.10 వేల కోట్ల ఆదాయం లభిస్తుంది. అంతిమంగా రాష్ట్ర ఇంధన భద్రతకు భరోసా, సింగరేణి అభివృద్ధికి అవసరమైన వనరులు సమకూరతాయి.పెరగనున్న కార్మికుల సంఖ్య సింగరేణి పరిధిలోని మరికొన్ని గనులను సంస్థకు కేటాయించాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఇప్పటికే మణుగూరు ఓసీ గని విస్తరణ పనులు జరుగుతుండగా పి.కె.ఓ.సి దక్కడంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం మణుగూరు ఏరియాలో 2,528 మంది కార్మికులు పని చేస్తున్నారు. భవిష్యత్తులో వారి సంఖ్య కూడా పెరగనుంది.తెలంగాణ బిడ్డగా కృషి చేశాను మణుగూరు సమీపంలోని పీ.కే.ఓ.సీ-2 డిప్-సైడ్ బొగ్గు బ్లాక్‌ను సింగరేణికి దక్కించుకునేందుకు తాను కేవలం కేంద్ర మంత్రిగానే కాకుండా, తెలంగాణ బిడ్డగా కృషి చేశానంటూ కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి పేర్కొన్నారు. పి.కె.ఓ.సి-2 బ్లాక్ సింగరేణికి లభించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన కార్మికులు, అధికారులు, కార్మిక సంఘాల ప్రతినిధులకు అభినందనలు తెలుపుతూ సోమవారం ఓ ప్రకటన విడుదల చేశారు.కేంద్ర బొగ్గు శాఖ నిర్వహించిన ఆన్‌లైన్ వేలంలో పీ.కే.వై.సీ -2 డిప్-సైడ్ బొగ్గు బ్లాక్‌ను సింగరేణి దక్కించుకోవడం ఒక చరిత్రాత్మక విజయం. సంస్థ మనుగడను కాపాడేందుకు బిడ్డింగ్ ప్రక్రియలో పాల్గొనాలని జారీ చేసిన ఆదేశాల ఫలితంగానే దాదాపు 12 ఏళ్ల తర్వాత వేలం ద్వారా కొత్త బొగ్గు బ్లాక్ లభించింది. సింగరేణి ప్రయోజనాలను కాపాడటంలో తగిన చొరవ చూపడంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైంది. దీనివల్ల కోయగూడెం-3, సత్తుపల్లి-3 వంటి కీలక బొగ్గు బ్లాకులు ప్రైవేట్ సంస్థల పాలయ్యాయి. ఇతర రాష్ట్రాలకు కూడా బొగ్గు గనుల సేకరణ, కీలక ఖనిజాల అన్వేషణను విస్తరించేందుకు సింగరేణి ఒక కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తోంది. - భట్టి విక్రమార్క, ఉప ముఖ్యమంత్రి

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI S HARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI . TELTEL/2021/81092 : PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com